# భారత శక్తి ®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 196 | హైదరాబాద్ | ఆదివారం 25-01-2026 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

భారత్ పై తగ్గనున్న ట్రంప్ టారిఫ్ లు..!

## భారత్ సంస్కరణల
# ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది

- ప్రపంచంలో అత్యధిక యువత మన దేశంలోనే ఉందన్న ప్రధానమంత్రి
- యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్న మోదీ
- వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా విదేశాల్లోని భారత యువతకు అవకాశాలు లభిస్తాయని వెల్లడి



11లో



11లో

## 'టీ హబ్'పై
# సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- టీ హబ్‌ను స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలని సీఎం ఆదేశం
- ప్రభుత్వ ఆఫీసులను తరలిస్తున్నారన్న వార్తలపై స్పందించిన రేవంత్ రెడ్డి
- అమెరికా పర్యటన నుంచే సీఎస్‌కు ఫోన్ చేసి సూచనలు
- టీ హబ్‌లో ఇతర కార్యాలయాలు వద్దని స్పష్టం చేసిన సీఎం


11లో

# కిటకిటలాడుతున్న తిరుమల..
## సర్వదర్శనానికి 24 గంటలు

- శ్రీవారి దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు
- భక్తులతో నిండిపోయిన అన్ని కంపార్టుమెంట్లు
- నిన్న స్వామిని దర్శించుకున్న 69,726 మంది భక్తులు

## నాంపల్లి ఫర్నిచర్ దుకాణంలో
# భారీ అగ్నిప్రమాదం

- గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి నాలుగో అంతస్తుకు వ్యాపించిన మంటలు
- రోబో ఫైర్ మిషన్ ద్వారా మంటలు ఆర్పుతున్న సిబ్బంది
- ఎనిమిది ఫైరింజన్లతో మంటలను ఆర్పుతున్న సిబ్బంది


11లో


11లో

## అన్నవరం ప్రసాదం కౌంటర్ లో ఎలుకలు
# ఇద్దరిపై వేటు

- మరోసారి వివాదంలో చిక్కుకున్న అన్నవరం ప్రసాదం
- ప్రసాదం బుట్టల మధ్య పరుగులు తీస్తున్న ఎలుకలు
- వీడియో బయటకు రావడంతో భక్తుల్లో ఆందోళన
- విచారణ జరిపి ఇద్దరిపై వేటు వేసిన అధికారులు

## నా మిత్రుడు అనునిత్యం
# నగరి కోసం తపించేవారు

- కుప్పం తరహాలో నగరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని సీఎం హామీ
- 2029 నాటికి నగరికి కృష్ణా జలాలు తీసుకువస్తానని వెల్లడి
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరిలో సీఎం చంద్రబాబు పర్యటన
- రాష్ట్రవ్యాప్త సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులకు శంకుస్థాపన
- వలసలు నివారించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని స్పష్టీకరణ


11లో



11లో

## షోరూమ్‌లోనే వాహన రిజిస్ట్రేషన్..
# తెలంగాణలో నేటి నుంచి కొత్త విధానం

- వాహనం కొనుగోలు చేసిన షోరూమ్‌లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి
- ఆర్టీఓ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఇకపై ఉండదు
- ద్విచక్ర వాహనాలు, కార్లకు మాత్రమే ఈ కొత్త విధానం వర్తింపు
- రవాణా వాహనాల రిజిస్ట్రేషన్‌లు పాత పద్ధతిలోనే కొనసాగింపు

భారతశక్తి

# ఇండియా ఆపరేషన్ సముద్ర

చంద్రుడి గుట్టు మట్లు తెలుసుకుంది. సూర్యుడి మీద కూడా ప్రయోగాలు చేస్తోంది. అంతరిక్షంలో భారతీయ జెండాలు రెపరెపలాడించింది. నింగి, నేల, అంతరిక్షం.. ఇలా మూడు విభాగాలలో భారత్ తన సత్తాను చూపించింది. ఇకపై నీటిలో కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకోబోతోంది. అంతరిక్ష ప్రయోగాలతో ప్రపంచాన్ని మొత్తం తన వైపు తిప్పుకున్న భారత్.. ఇప్పుడు సముద్రంలో కూడా ప్రయోగాలను మొదలు పెట్టబోతోంది. ఎందుకంటే సముద్రంలో విపరీతమైన ఖనిజాలు.. విలువైన నిక్షేపాలు ఉన్నాయి. ఆ విలువైన నిక్షేపాలను గనుక బయటికి తీస్తే భారత ఆర్థిక ముఖ చిత్రం పూర్తిగా మారిపోతుంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అతి త్వరలోనే సముద్రయాన్ ప్రాజెక్టుతో సముద్రపు లోపల ఉన్న రహస్యాలను తెలుసుకునేందుకు కీలక ప్రయోగం చేపట్టనుంది.. రెండేళ్ల క్రితమే సముద్రయాన్ ప్రాజెక్టును ఇస్రో అనౌన్స్ చేసింది.. అందుకోసం ప్రత్యేక సబ్ మెరైన్ ను రూపొందించింది. సముద్రయాన్ మిషన్ అనే ప్రయోగం ద్వారా మహా సముద్రాల అన్వేషణలో భాగంగా సముద్రాల లోపల ఉన్న ఖనిజ సంపదను అన్వేషించడానికి భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు మరో అడుగు ముందుకు వేసి మహా సముద్రాలలో ఉన్న ఖనిజ సంపదను కనుగొనేందుకు మత్స్య 6000 అనే సబ్ మెర్సిబుల్ మిషన్ ద్వారా చెన్నై తీరంలోని 5 వేల మీటర్ల లోతులో ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టారు. ఆ తర్వాత మరింత లోతులో పరిశోధనలు చేపట్టనుంది. మన దేశ పరిశోధకులు సముద్రయాన్ ప్రయోగాన్ని మొదలుపెట్టారు. ఈ ప్రయోగంలో భాగంగా చెన్నై ఆధ్వర్యంలో నాలుగో తరం సబ్ మెరైన్ మత్స్య 600 ను మే నెలలో సముద్ర జలాల్లోకి ప్రవేశపెడతారు. డీప్ ఓషియన్ మిషన్ లో భాగంగా ఈ సబ్ మెరైన్ ను రూపొందించారు. 500 మీటర్ల లోతు వరకు ముగ్గురు ఆక్వా నాట్స్ ఇందులో ప్రయాణిస్తారు. ఒకవేళ కనుక ఈ ప్రయోగం విజయవంతం అయితే అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్ సరసన భారత్ నిలుస్తుంది. సముద్ర జలాల్లో విలువైన నిక్షేపాలతో పాటు, అరుదైన ఖనిజాలు కూడా ఉన్నాయి. కాకపోతే వీటిని అన్వేషించడం అంత సులువు కాదు. సముద్ర అంతర్భాగంలో అత్యంత కఠినమైన వాతావరణం ఉంటుంది. సముద్రాలలో నిత్యం జలాలు ఆటుపోట్లకు గురవుతుంటాయి. అంతర్భాగంలో కూడా విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. అలాంటప్పుడు అందులో ప్రయోగాలు చేయడం కత్తి మీద సాము లాంటిది. సబ్ మెరైన్ లు కూడా కొన్ని సందర్భాలలో ప్రమాదాలకు గురవుతుంటాయి. ఇన్ని ప్రతికూలతలు ఉన్నాయి కాబట్టి.. సముద్రంలో ప్రయోగాలు చేయడం అంత ఈజీ కాదు. సముద్ర గర్భంలో నిక్షేపాలను బయటకు తీస్తే.. వాటి ద్వారా ఎంతో విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. ప్రయోగం విజయవంతం అయితే 2026 లేదా 2027 చివరిలో మానవ సహిత సముద్రయాన్ ప్రాజెక్ట్ ను ఇస్రో జరుపనుంది. 28 టన్నులు బరువు కలిగిన మత్స్య 6000 అనే సబ్ మెరైన్ మిషన్ ద్వారా ఈ ప్రాజెక్ట్ ను జాతీయ మహా సముద్ర సాంకేతిక సంస్థ ద్వారా ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలాజీ రామకృష్ణన్ పర్యవేక్షణలో సముద్రయాన్ మిషన్ ను పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో మానవ సహిత గా ముగ్గురు శాస్త్రవేత్తలను ఎంపిక చేసి ఇందులో ప్రయాణించనున్నారు. అంతరిక్షంలో పరిశోధనలు చేపట్టే శాస్త్రవేత్తలను ఆస్ట్రోనాట్స్ గా పిలుస్తారు. సముద్రం లోపల పరిశోధనలు చేసే వాళ్లను ఆక్వానాట్స్ గా పిలుస్తారు. ఫ్రాన్స్ సహకారంతో భారత్ సముద్రయాన్ ప్రయోగాన్ని చేపడుతుంది. ఇందులో ముగ్గురు శాస్త్రవేత్తలు సబ్ మెరైన్ లో వెళ్లి పరిశోధన చేస్తారు. అందులో ఇద్దరు భారత కు చెందిన శాస్త్రవేత్తలు ఇప్పటికే పరిశోధనలు మొదలుపెట్టారు. వారిలో జితేంద్ర పాల్ సింగ్, రాజు రమేష్ లు ఇప్పటివరకు 5000 మీటర్ల లోతు వరకు డైవ్ చేసిన భారత్ రికార్డుగా ఈ ప్రయోగం ద్వారా సాధించారు. ఈ సబ్మెర్సిబుల్ 12 గంటల పాటు పనిచేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో 96 గంటల వరకు కూడా సముద్రంలో ఉండే సామర్థ్యం కలిగి ఉంది. ప్రయోగం ద్వారా సముద్రంలో ఉన్న ఖనిజాలు, ఖనిజ సంపద, మినరల్స్, కోరల్స్ వంటి ఖనిజాలతో పాటుగా సముద్రంలో ఉన్న ఇసుకలో కూడా ఏతరహా ఖనిజాలు ఉన్నాయి.. వాటి ఉపయోగాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. ఈ తరహా ప్రయోగాలను ఇప్పటివరకు అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జపాన్, చైనా లాంటి దేశాలు మాత్రమే చేశాయి.. ఇప్పుడు ఇస్రో కూడా ఈ దేశాల సరసన చేరనుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ప్రయోగానికి సంబంధించిన పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో ఇస్రో ఒకవైపు గగన్ యాన్ ద్వారా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపేందుకు సిద్ధమవుతూనే సముద్రం లోపల శాస్త్రవేత్తల ద్వారా అత్యంత క్లిష్టమైన కీలకమైన ప్రయోగ ప్రక్రియను పూర్తిచేసే దశలో ఉండటం గర్వకారణమని పలువురు పేర్కొంటున్నారు. ఫలితంగా భారత ఆర్థిక ముఖచిత్రం పూర్తిగా మారిపోతుంది. భారత్ అభివృద్ధి చెందిన దేశంలా కాకుండా.. అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చెందుతుంది. ఉపాధి కోసం మన దేశ యువత విదేశాలకు వెళ్లకుండా.. ఇక్కడే పనిచేసే పరిస్థితి ఏర్పడుతుంది.

===లీలీలీలీ

# ప్రశ్న మీది ? గొంతు నాది

ఏలూరు, జనవరి 24(భారత శక్తి):

టీడీపీకి చెందిన ఓ యువ ఎంపీ ప్రజల సమస్యలను నేరుగా పార్లమెంట్ వేదిక వరకు తీసుకెళ్లాలనే కొత్త ఆలోచనతో ముందుకు వచ్చారు. సాధారణంగా ప్రజా ప్రతినిధులు సమావేశాలు, వినతులు, దరఖాస్తుల ద్వారానే సమస్యలు తెలుసుకుంటారు. కానీ ఈ ఎంపీ మాత్రం ప్రజలే స్వయంగా తమ సమస్యలను చెప్పేలా ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల మాటే ప్రశ్నగా, తన గొంతే వేదికగా మారాలన్న ఉద్దేశంతో 'ప్రశ్న మీది ? గొంతు నాది' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన వారు ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ యాదవ్ . తొలిసారి ఎంపీగా ఎన్నికైనప్పటికీ, తక్కువ సమయంలోనే నియోజకవర్గ ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ, అందరినీ కలుపుకుని వెళ్లే నాయకుడిగా, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతినిధిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఏలూరు నియోజకవర్గానికి సంబంధించిన అంశాలను తరచూ ప్రస్తావిస్తూ వస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న విధానాలకు భిన్నంగా, మరింత ప్రభావవంతంగా సమస్యల పరిష్కారం జరగాలన్న ఆలోచనతో ఈ కొత్త ప్రయత్నానికి ఆయన నాంది పలికారు. 'ప్రశ్న మీది ? గొంతు నాది' కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన సమస్యలను నేరుగా వాట్సాప్ ద్వారా పంపే అవకాశం కల్పించారు. ఇక్కడ ముఖ్యంగా వ్యక్తిగత సమస్యలు కాకుండా, గ్రామం, కాలనీ, పట్టణం లేదా నియోజకవర్గ స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలను మాత్రమే పంపాలని సూచించారు. సమస్యతో పాటు దానికి తాము భావించే పరిష్కార సూచనలను కూడా ప్రజలు తెలియజేయవచ్చు. ఏలూరు పార్లమెంట్ పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు కూడా ఈ కార్యక్రమం ద్వారా ఎంపీ దృష్టికి తీసుకురావచ్చు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్య, వైద్యం, ఉపాధి వంటి అనేక అంశాలపై ప్రజల నుంచి వచ్చే సమాచారం ఆధారంగా, వాటిని పార్లమెంట్‌లో ప్రశ్నల రూపంలో లేవనెత్తి, కేంద్ర ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇలా ప్రజలే ముందుకు వచ్చి సమస్యలను తెలియజేస్తే, వాటికి పరిష్కార మార్గాలు వెతకడం మరింత సులభమవుతుందని ఆయన భావిస్తున్నారు. రాష్ట్రంలోనే తొలిసారి ఈ తరహా ప్రజా భాగస్వామ్య కార్యక్రమం ప్రారంభం కావడం విశేషంగా మారింది. ఈ ప్రయత్నం విజయవంతం కావాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని పుట్టా మహేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను భయపడకుండా, స్పష్టంగా పంపాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రజలు 96181 94377, 98855 19299 అనే వాట్సాప్ నంబర్లకు తమ సమస్యలను పంపవచ్చని ఆయన తెలిపారు. ప్రజల ప్రశ్నలకు తన గొంతు జోడించి, పార్లమెంట్ వేదికగా పరిష్కారం సాధించడమే తన లక్ష్యమని ఎంపీ స్పష్టం చేశారు.

# వరికపూడిశెలకు పర్యావరణ అనుమతులు

ఒంగోలు, జనవరి 24(భారత శక్తి):

ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి కేంద్రం పర్యావరణ అనుమతులు మంజూరు చేసింది. పల్నాడు జిల్లాలో 84,500 ఎకరాలకు సాగునీరు, 20 వేల మందికి తాగునీరు అందించే ఈ ప్రాజెక్టుకు రూ.3,227.15 కోట్లు ఖర్చవుతుంది. మరోవైపు, కడప, ప్రకాశం జిల్లాల్లో 800 మెగావాట్ల రాజుపాలెం పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు కూడా అనుమతులు లభించాయి. అన్నమయ్య జిల్లా వీరబల్లి ప్రాజెక్టు అనుమతులు మాత్రం ప్రస్తుతం నిలిపివేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన ప్రాజెక్టుకు కేంద్రం నుంచి లైన్ క్లియర్ అయ్యింది. పల్నాడు జిల్లాలో ప్లాన్ చేసిన వరికపూడిశెల ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు మంజూరు అయ్యాయి. ఈనెల 9న జరిగిన సమావేశంలో కేంద్ర పర్యావరణ శాఖ ఆధ్వర్యంలోని నిపుణుల మదింపు కమిటీ చర్చించింది. ఈ మేరకు ఈ ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రతిపాదనలను పరిశీలించిన కమిటీ.. అల్ప వర్షపాతం, వెనుకబాటుతనం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ఈ ప్రతిపాదనలపై చర్చించిన తర్వాత అనుమతులకు సిఫార్సు చేసింది. గత పదేళ్లుగా ఈ ప్రాజెక్టుకు అనుమతుల కోసం ఎదురు చూస్తున్నారు.. చివరికి అనుకున్నది సాధించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 84,500 ఎకరాలకు సాగునీరు, 20 వేల మందికి తాగునీరు అందించాలని లక్ష్యంగా



పెట్టుకున్నారు. రూ. 3,227.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు వల్ల 25 గ్రామాలకు సాగునీరు, 20 వేల మందికి తాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్ట్ కోసం 270 హెక్టార్ల భూమి అవసరమని గుర్తించారు.. అడిగొప్పుల, ఆత్మకూరు, దరివేముల ప్రాంతాల్లో సేకరించనున్నారు. ఈ భూములి 19.13 హెక్టార్లు అటవీ భూమి ఉంది. 4.86 టీఎంసీల నీటిని వెల్దుర్తి, దుర్గి, మాచర్ల, కారంపూడి మండలాల్లోని పొలాలకు సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకువరికపూడిశెల వాగు నుంచి ఎత్తిపోయాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు గ్రామస్థులు చేసిన విజ్ఞప్తి మేరకు.. మొదట 24,900 ఎకరాలకు పరిమితమైన ఈ ప్రాజెక్టు పరిధిని 84,500 ఎకరాలకు పెంచారు. దీని కోసం గతేడాది అక్టోబర్ 31న జీవో కూడా విడుదలైంది. ఈ ప్రాజెక్టు వల్ల పల్నాడు జిల్లాలోని అనేక ప్రాంతాల ప్రజలకు మేలు జరుగుతుంది. మరోవైపు మరో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకుకు కూడా అనుమతులకు లైన్ క్లియర్ చేశారు. కడప, ప్రకాశం జిల్లాల్లో ఏపీ జెన్కో, ఎన్‌హెచ్‌పీసీ, గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కలిసి 334.8 హెక్టార్లలో తలపెట్టిన 800 మెగావాట్ల రాజుపాలెం క్లోజ్‌లూప్ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును ప్లాన్ చేశాయి. ఈ ప్రాజెక్టుకు కూడా పర్యావరణ అనుమతులకు లైన్ క్లియర్ అయ్యింది. మరోవైపు అన్నమయ్య జిల్లాలో 489.1 హెక్టార్లలో నిర్మించాలని ప్లాన్ చేసిన వీరబల్లి ప్రాజెక్టుకు (పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్) సంబంధించిన అనుమతులను ప్రస్తుతం నిలిపివేశారు.

# సంక్లిష్ట పరిస్థితిలో వైకాపా

విజయవాడ, జనవరి 24(భారత శక్తి):

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో సంక్లిష్ట పరిస్థితి ఎదుర్కోక తప్పదు. మరో వారం రోజుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. అనేక బిల్లులు ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధపడుతోంది. అయితే బిల్లుల విషయంలో బిజెపి పట్ల ఎప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుకూలంగానే ఉంటుంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించే అమరావతి అంశంపై పార్లమెంట్లో చర్చ జరగనుంది. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలా ముందుకెళ్తుంది అనేది ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. లోక్సభ తో పాటు రాజ్యసభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 11 మంది సభ్యుల బలం ఉంది. ఆ పార్టీ స్టాండ్ చెప్పాల్సి ఉంటుంది. అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నిధుల సమీకరణ జరిగింది. కేంద్ర ప్రభుత్వం సైతం 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. ప్రపంచ బ్యాంకుతోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు నుంచి నిధులు సర్దుబాటు చేసింది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని రైతులు కోరుతూ వచ్చారు. ఏపీ ప్రభుత్వం సైతం ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి చేస్తోంది. అయితే రాజధానిల విషయంలో నోటిఫై చేయాల్సిన అవసరం లేదని కేంద్రం చెబుతున్నా.. ఏపీలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా.. పరిగణలోకి తీసుకోవాలని కూటమి ప్రభుత్వం కోరింది. అందుకే ఇప్పుడు అమరావతికి



చట్టబద్ధత కల్పిస్తూ బిల్లును పార్లమెంటులో పెడతారని తెలుస్తోంది. అయితే దీనిపై వైసీపీ స్టాండ్ ఏంటనేది తేటతెల్లం కానుంది. అమరావతి పై ఆది నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డి వ్యతిరేక భావనతోనే ఉన్నారు. ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అని వ్యాఖ్యానించేవారు. అసలు రాజ్యాంగం లో రాజధాని అనే పదమే లేదని తేల్చేశారు. ఐదేళ్లపాటు అమరావతిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. మూడు రాజధానులు అంటూ హడావిడి చేశారు. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి పునర్నిర్మాణం ప్రారంభమైంది. ఇప్పుడు కూడా అదే వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. నది చెంతనే కట్టారని.. ముంపు ప్రాంతంలో అమరావతి అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసేవారు. అయితే ఇప్పుడు పార్లమెంటులోనే నేరుగా వైసీపీ అభిప్రాయం చెప్పాల్సి ఉంటుంది అమరావతిపై. ఇప్పటికే వైసీపీకి వ్యతిరేకంగా అస్త్ర శస్త్రాలను సిద్ధం చేస్తోంది టిడిపి కూటమి. తప్పకుండా ఈ విషయంలో ఏదో ఒకటి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉంది. మరి ఎలా స్పందిస్తుందో చూడాలి.

# వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన డిమాండ్ ఇదేనా?

విజయవాడ, జనవరి 24(భారత శక్తి):

ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది. అయితే ఇప్పటి నుంచే ఆసక్తికరమైన రాజకీయచర్చలు మొదలవుతున్నాయి. కూటమి వచ్చే ఎన్నికల్లో కొనసాగుతుందా? అటే 90 శాతం కొనసాగుతుందని అందరూ చెబుతున్న మాట. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ ఈసారి మాత్రం బీజేపీ, జనసేనఒక్కటిగా మారి టీడీపీకి సీట్ల పొత్తుల విషయంలో కొంత ఒత్తిడి తెచ్చే అవకాశముందని అంటున్నారు. పవన్ కల్యాణ్, బీజేపీ ప్రస్తుతం ఏపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాల పై సైలెంట్ వ్యవహరిస్తుండటాన్ని ఇందుకు ఉదహరిస్తున్నారు. ఈసారి నియోజకవర్గాల సంఖ్య పెరగడం ఖాయంగా కనిపిస్తుంది. అదే సమయంలో తమ వాటా సంఖ్య కూడా పెంచాలని బీజేపీ, జనసేన కోరే అవకాశాలు మెండుగా ఉన్నాయి. జగన్ చేసే విమర్శలకు బీజేపీ నేతల నుంచి పెద్దగా స్పందన రావడం లేదు. అలాగే జనసేన నేతలు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. జగన్ ప్రభుత్వంపై చేసే విమర్శలకు టీడీపీ నేతలే సమాధానమివ్వాల్సి వస్తుంది. మిత్ర పక్షాలు జగన్ చేసే విమర్శలకు ప్రతి విమర్శలు చేయడం లేదు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యులుగా ఉన్న ఆ రెండు పార్టీలు తమ శాఖకు సంబంధించిన వాటిపై వచ్చిన విమర్శలకు మాత్రమే సమాధానమిస్తున్నారు తప్పించి అంతకు మించి టచ్ మి నాట్ గా వ్యవహరించడం కూడా ఈ చర్చకు దారి తీస్తుంది. 2024 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగానే, ఆయన అంకెలకు రెండు పార్టీల నేతలు ఓకే చెప్పారు. అందుకే 2024 ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య సీట్ల పంపకంలో పెద్దగా విభేదాలు తలెత్తలేదు. కానీ 2029 ఎన్నికలకు మాత్రం పరిస్థితుల్లో మార్పులు వచ్చే అవకాశాలున్నాయి. సహజంగా బీజేపీ,జనసేనల్లోనూ ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉంది. అలాగే అధికారంలో ఉన్నటీడీపీ నేతలకు, నియోజకవర్గాల్లో జనసేన, బీజేపీ నేతలకు మధ్య సరైన అవగాహన లేకపోగా అనేక అంశాల్లో విభేదాలు బయటపడుతున్నాయి. దాదాపు 175 నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. తాము కూటమిలో ఉన్నామని మర్చిపోయి తమకు టీడీపీ నేతలు ప్రాధాన్యత ఇవ్వడం లేదని జనసేన, బీజేపీ నియోజకవర్గ స్థాయి నేతలు బాహాటంగానే చెబుతున్నారు. అందుకే ఆరెండు పార్టీలు నేతలకు న్యాయం చేయాలంటే కొన్ని సీట్లు ఎక్కువగానే తీసుకోవాల్సి ఉంటుంది. మరి చంద్రబాబు ఆ రెండు పార్టీలను ఎలా ఒప్పిస్తారన్నది చూడాలి.

# అన్నమయ్య జిల్లాలో కొండచిలువల కలకలం


అన్నమయ్య పుంగనూరు మండలం మర్రిమాకులపల్లి గ్రామ సమీపంలోని ఓ మామిడి తోటలో రెండు భారీ కొండచిలువలు కలకలం రేపాయి. సుమారు 13 అడుగుల పొడవు ఉన్న ఈ కొండచిలువలను పశువులను మేపేందుకు వెళ్లిన గ్రామస్థులు గుర్తించారు. వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బీట్ ఆఫీసర్ శోభనాద్రి నేతృత్వంలోని రెస్క్యూ బృందం అక్కడికి చేరుకుని మూడు గంటల పాటు శ్రమించి చాకచక్యంగా రెండు కొండచిలువలను పట్టుకుంది. అనంతరం వాటిని అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలిపెట్టినట్లు అధికారులు తెలిపారు.

# దావోస్ కు దూరంగా జనసేనాని

కాకినాడ,జనవరి 24(భారత శక్తి):

దావోస్ కు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకోకపోవడాన్ని జనసేన క్యాడర్ తప్పుపడుతుంది. పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దావోస్ పర్యటనలో రాజకీయాల్లో లేని మెగాస్టార్ చిరంజీవిని వెంట తీసుకెళ్లి ఆ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ను పెంచాలని ప్రయత్నిస్తుంటే, ఇక్కడ మాత్రం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ను దావోస్ కు వెంట తీసుకోకపోవడాన్ని ఖచ్చితంగా ఆయనను నిర్లక్ష్యం చేయడమేనని అంటున్నారు. పవన్ కళ్యాణ్ కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులున్నారు. ఆయనను వెంట తీసుకెళితే ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందే తప్ప నష్టం ఏముంటుందని నెట్టింట కొందరు నేరుగా టీడీపీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ ను దావోస్ పర్యటనకు దూరం పెట్టడం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయడమేనన్న అభిప్రాయం జనసేన క్యాడర్ లో వ్యక్తమవుతుంది. పవన్ కళ్యాణ్ వల్ల కాస్తో కూస్తో లాభం చేకూరుతుందే తప్ప నష్టమయితే జరగదు. లోకేశ్, టీజీ భరత్ వంటి వారిని వెంట తీసుకెళ్లడంలో తప్పులేదు. కానీ అదే సమయంలో పవన్ కళ్యాణ్ ను తీసుకెళ్లకపోవడం మాత్రం ఖచ్చితంగా నాయకత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయమేనన్న అభిప్రాయం జనసేనలో వ్యక్తమవుతుంది. తెలంగాణలో మెగాస్టార్ చిరంజీవిని తన వెంట తీసుకెళ్లి ఆయనకు దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగస్వామ్యం కల్పించడంతో కొంత తెలంగాణ ఇమేజ్ పెరిగిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.కానీ తెలుగుదేశ పార్టీ నేతల వాదన మరొకలా ఉంది. పవన్ కళ్యాణ్ వస్తానంటే ఎందుకు తీసుకెళ్లరని, ఆయన అనాసక్తి చూపడం వల్లనే చంద్రబాబు నాయుడు ఒత్తిడి చేయలేదని అన్నారు. పవన్ కళ్యాణ్ కేవలం దావోస్ పర్యటన మాత్రమే కాదు .. గత ఏడాది నవంబరు నెలలో విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సుకు కూడా పవన్ కళ్యాణ్ దూరంగా ఉన్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. వారిద్దరి మధ్య సఖ్యత బాగానే ఉందని, కానీ పార్టీ నేతలు, కార్యకర్తలు లేనిపోని అపోహలకు తావివ్వవద్దని, ఏదైనా అనుమానలుంటే నేరుగా పవన్ కళ్యాణ్ తో మాట్లాడి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలుగుదేశం పార్టీ నేతలు ఆఫ్ ది రికార్డులుగా చెబుతున్నారు. మొత్తం మీద దావోస్ పర్యటనకు పవన్ దూరంగా ఉండటంపై మాత్రం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

మరో వైపు గత ఏడాది దావోస్ లోజరిగిన పెట్టుబడుల సదస్సుకు సీఎం చంద్రబాబుతో పాటు నారా లోకేష్ వెళ్లారు. ఆ సమయంలో కూడా పవన్ కళ్యాణ్ వెళ్లకపోవడం పై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా జనసేన కేడర్ నుంచి అసంతృప్తి బయటపడింది. ఇప్పుడు కూడా సోషల్ మీడియా వేదికగా అటువంటి అసంతృప్తి కనిపిస్తోంది. తెలంగాణలో మెగాస్టార్ చిరంజీవిని తమ వెంట తీసుకెళ్లి దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగస్వామ్యం కల్పించింది తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ ఇమేజ్ పెరిగింది అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. కానీ ఏపీలో డిప్యూటీ సీఎం గా ఉన్న పవన్ కళ్యాణ్ ను ప్రపంచ ఆర్థిక సదస్సుకు తీసుకెళ్లకపోవడం పై విమర్శలు వస్తున్నాయి.అయితే పవన్ విషయంలో చంద్రబాబు ఎప్పుడు జాగ్రత్తగానే ఉంటారు. డిప్యూటీ సీఎం గా ఉన్న పవన్ ను సంప్రదించి అన్నీ చేస్తుంటారని తెలుస్తోంది. ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు సంబంధించిన ఏ శాఖ కూడా పవన్ కళ్యాణ్ పరిధిలో లేదు. ఆయన అంత గ్రామీణ నేపథ్యం, అటవీ శాఖ వంటి వాటిని చూస్తున్నారు. ఆది నుంచి విదేశీ పర్యటనల విషయంలో పవన్ జోక్యం చేసుకోవడం లేదు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో కూడా పవన్ పాత్ర అంతంత మాత్రమే. గత ఏడాది తెలంగాణ సీఎం వెంట ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



వెళ్లారు. అప్పట్లో కూడా ఏపీ డిప్యూటీ సీఎం గా ఉన్న పవన్ కళ్యాణ్ ను ఎందుకు తీసుకువెళ్లలేదు అనేది ప్రశ్న వచ్చింది. కానీ అప్పట్లోనే పవన్ కళ్యాణ్ పరోక్ష సంకేతాలు ఇచ్చారు. ఎటువంటి అసంతృప్తి వ్యక్తం చేయలేదు. ఇప్పుడు కూడా పవన్ కళ్యాణ్ ను సంప్రదించి ఉంటారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మళ్లీ రాజకీయాల్లోకి విజయసాయిరెడ్డి

నెల్లూరు, జనవరి 24(భారత శక్తి):

మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి మరోసారి..ఇన్ అండ్ ఔట్..క్లియర్ కట్ కామెంట్స్ చేసి చర్చకు దారితీశారు. ఒకప్పుడు జగన్‌కు ఆయన కుడిభుజం. ఇప్పుడు ఆయన వైసీపీ పార్టీలో లేరు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తాను వైసీపీలో నెంబర్.2 అని..ఎప్పుడైతే పవర్‌లోకి వచ్చారో..అప్పటినుంచి తనను పక్కకు పెట్టేశారని చెప్పేస్తున్నారువన్స్ మోర్ అంటూ మళ్లీ పొలిటికల్ రీఎంట్రీ అంటూ ఇంట్రెస్టింగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. జగన్‌ను తానెప్పుడు విమర్శించలేదని..ఆయనే తాను అమ్ముడుపోయినట్లు మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేస్తున్న విజయసాయిరెడ్డి..జనసేన, బీజేపీ, టీడీపీ కూటమిగా ఉంటే వైసీపీ అధికారంలోకి రావడం కష్టమని తేల్చేశారు. అయితే విజయసాయిరెడ్డి కామెంట్స్ చుట్టూ ఇప్పుడు ఇంట్రెస్టింగ్ డిస్కషన్ జరుగుతోంది. పదేపదే జగన్ కోటరీని టార్గెట్ చేస్తున్న విజయసాయిరెడ్డి..జగన్‌పై మాత్రం సీరియస్ కామెంట్స్ చేయకపోవడం ఆసక్తికరంగా మారింది.పైగా వైసీపీ అధినేతను, ఫ్యాన్ పార్టీ క్యాడర్, లీడర్లను అలర్ట్ చేస్తున్నట్లు మాట్లాడుతున్నారు. కోటరీ అంటూనే ఎవరి పేర్లు తీయకుండా..వైసీపీ క్యాడర్‌కు ఓ ఇండికేషన్ పంపించేలా..తనపై వైసీపీ నేతల్లో, ఫ్యాన్ పార్టీ కార్యకర్తల్లో సానుభూతి పెంచుకునేలా ఆయన వ్యూహాత్మక అడుగులు వేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాదు చంద్రబాబును టార్గెట్ చేస్తూ..తాను ఎవరి పక్షం కాదని చెప్పుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అసలు విజయసాయిరెడ్డి మదిలో ఏముంది.? ఆయన పొలిటికల్ రీఎంట్రీ ఏ పార్టీలోకి.? అన్నది చర్చనీయాంశంగా మారింది.విజయసాయిరెడ్డి ఏ పార్టీలో చేరబోతున్నారనేది ఉత్కంఠ రేపుతోంది. దశాబ్దన్నర రాజకీయ జీవితం ఆయనది. వైసీపీలో జగన్ తర్వాత నంబర్ టూగా ఒక వెలుగు వెలిగిన ఆయన, వైసీపీని వీడిపోతారని ఎవరూ అనుకోలేదు. కానీ అది జరిగిపోయింది. ఇక ఆయన లేటెస్ట్‌గా ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ విచారణకు హాజరైన తర్వాత..మీడియాతో మాట్లాడుతూ తాను మళ్లీ రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు.సేమ్‌టైమ్ జగన్‌ను సేవ్ చేసేలా కామెంట్స్ చేశారన్న టాక్ కూడా వినిపిస్తోంది. అదంతా పక్కన పెడితే విజయసాయిరెడ్డి చేరేది ఏ పార్టీలో అన్నదానిపై అయితే పెద్ద చర్చే నడుస్తోంది. అయితే ఆ ప్రశ్నకు సాయిరెడ్డి చెప్పిన సమాధానమే..రకరకాల చర్చలకు దారితీస్తోంది. తొందర ఎందుకు వేచి చూద్దామంటున్నారంటే సమ్‌థింగ్ ఈజ్ దేర్ అన్న టాక్ అయితే బయలుదేరింది.జగన్ పిలుపు కోసం వెయిట్ చేస్తున్నారా.? పవన్ పార్టీలోకి వెళ్తారా.? బీజేపీ డోర్స్ ఓపెన్ చేసి లేవా అన్నది అంతుచిక్కడం లేదు. వెయిట్ అండ్ సి అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చకు ఆస్కారం ఇస్తున్నాయి.



విజయసాయిరెడ్డి అయితే కచ్చితంగా తాను రాజకీయాల్లో కంటిన్యూ అవుతాను అని చెప్పేశారు.జగన్ కంటే ఆయన కోటరీపైనే గురి పెట్టారు విజయసాయిరెడ్డి. జగన్ చుట్టూ ఉన్న కొందరు నేతల తీరే గత ఎన్నికల్లో పార్టీ ఓటమికి కీలక కారణమని వైసీపీ నేతలే గుసగుసలు పెట్టుకుంటుంటారు. సాయిరెడ్డి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తుంటారు. ఇప్పుడదే అస్త్రాన్ని వాడుకుని తిరిగి జగన్‌కు దగ్గరయ్యేందుకు..తిరిగి వైసీపీలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సాయిరెడ్డి ఆరాట పడుతున్నారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.చంద్రబాబును సాయిరెడ్డి టార్గెట్ చేయడం చర్చగా మారింది. తనను చంద్రబాబు టార్గెట్ చేస్తున్నారన్నట్లుగా మాట్లాడారు. దాంతో ఆయన చేరే పార్టీ టీడీపీ కూడా కాదన్నది స్పష్టం అవుతోంది. జనసేనలో చేరాలనుకున్నా టీడీపీని వ్యతిరేకించే వారిని తీసుకునే చాన్స్ ఉండదని అంటున్నారు. దాంతో బీజేపీలోనే విజయసాయిరెడ్డి చేరుతారన్న టాక్ అయితే నడుస్తోంది. బీజేపీ కూడా కూటమి ప్రభుత్వంలో భాగంగా ఉన్నా అది జాతీయ పార్టీ. పైగా విజయసాయిరెడ్డి కూడా ఢిల్లీ వేదికగా నేషనల్ పాలిటిక్స్‌లోనే కొనసాగాలని భావిస్తున్నారట.దాంతో ఏపీకి సంబంధం లేకుండా ఆయన సేవలను వాడుకోవాలనుకుంటే బీజేపీ ఆయనను చేర్చుకోవచ్చు. విజయసాయిరెడ్డి కూడా బీజేపీపై సానుకూలంగా ఉన్నారని అంటున్నారు. బీజేపీ అగ్రనేతలతో సాయిరెడ్డికి మంచి రిలేషన్స్ ఉన్నాయని చెబుతుంటారు. ఇక విజయసాయిరెడ్డి వదిలేసిన రాజ్యసభ సీటు బీజేపీ నేతకే వెళ్లడం బట్టి చూస్తే ఆయన కాషాయం కండువాను కప్పుకునే చక్రం తిప్పే రోజులు రాబోతున్నాయన్న చర్చ అయితే మొదలైంది. సాయిరెడ్డి దారెటో.? ఆయన ఏ పార్టీలో చేరుతారో.? రాజకీయ పరిస్థితులే డిసైడ్ చేయాలి.

# ఒంగోలు టూ హైదరాబాద్ పరుగులే

ఒంగోలు,జనవరి 24(భారత శక్తి):

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్లు, ఫ్లై ఓవర్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తోంది. ప్రకాశం జిల్లా అద్దంకిలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు, ప్రమాదాలను నివారించేందుకు మినీ బైపాస్



రోడ్డు పనులు వేగవంతమయ్యాయి. మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ప్రాజెక్టులో భాగంగా, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మినీ బైపాస్ పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరడంతో పాటు, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు, ఫ్లై ఓవర్లు, బ్రిడ్జిల నిర్మాణంపై ఫోకస్ పెట్టింది. పలు నగరాలు, పట్టణాలకు బైపాస్‌లు, మినీ బైపాస్‌లు, ఔటర్ రింగ్ రోడ్లు కూడా మంజూరు చేస్తోంది. ప్రకాశం జిల్లా అద్దంకిలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు, ప్రమాదాలను నివారించేందుకు మినీ బైపాస్ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి. అద్దంకి నియోజకవర్గం నుంచి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మేరకు అద్దంకి మీదుగా వెళ్లే నామ్ రోడ్డులో వాహనాల రద్దీ అధికంగా ఉండటంతో ఈ ప్రతిపాదన వచ్చింది. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించారు.మొదటి దశలో భాగంగా.. రేణింగవరం రోడ్డులో కాకానిపాలెం నుంచి సూర్య రెస్టారెంట్ వరకు సుమారు 1.5 కిలోమీటర్ల మేర సీసీ రోడ్డుగా మార్చనున్నారు. ఈ పనులకు సుమారు రూ.15 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ రోడ్డు మధ్యలో ఎస్ఎస్పీ కాలువ, రెండు వైపులా సీసీ రోడ్లు, విద్యుత్ లైన్లు, సైడ్ డ్రైయిన్లు ఏర్పాటు చేస్తారు. ఈ మినీ బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తయితే, పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరడమే కాకుండా, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాలు చేయెుచ్చు.అద్దంకి మినీ బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా.. అద్దంకిలో కాలువ కట్టపై నెల రోజుల క్రితం ఆక్రమణలను తొలగించారు. బాధితులకు కొండ దగ్గర ఇళ్ల స్థలాలు కేటాయించి, మౌలిక సదుపాయాలు కల్పించారు. అక్కడ అన్ని సౌకర్యాలు కల్పించడంతో వారు కొత్త ఇళ్లలోకి మారారు. ఇప్పుడు ఆ కాలువ కట్టపై గ్రావెల్ రోడ్డు వేస్తున్నారు. రోడ్డును చదును చేసి, రోలర్‌తో గట్టిపరుస్తున్నారు. కాలువకు రెండు వైపులా రాళ్లు కూడా పెడుతున్నారు. ఇంకో పదిహేను రోజుల్లో ఈ గ్రావెల్ రోడ్డు సిద్ధమవుతుందిఆ తర్వాత 70 అడుగుల వెడల్పుతో సీసీ రోడ్లు కట్టాలని ప్లాన్ చేస్తున్నారు. మిగిలిన స్థలాన్ని మున్సిపాలిటీ తీసుకుని, ప్రజలకు ఉపయోగపడేలా పనులు చేయాలని అనుకుంటున్నారు. ప్రస్తుతానికి గ్రావెల్ రోడ్డుపైనే వాహనాలు వెళ్తాయి. కొన్నాళ్ల తర్వాత సీసీ రోడ్లు వేస్తారు. రెండవ దశలో కాకానిపాలెం నుంచి టిడ్కో ఇళ్ల మీదుగా శింగరకొండ దగ్గర నామ్ రోడ్డులో కలిసేలా తారు రోడ్డు వేస్తారు. ఈ రెండు పనులు పూర్తయితే మినీ బైపాస్ రోడ్డు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తారు. అద్దంకి మీదుగానే హైదరాబాద్ వెళ్లే వాహనాలు కూడా వెళతాయి.. ఈ క్రమంలో ఈ బైపాస్ రోడ్డు నిర్మాణంతో వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరుతాయి. ఈ మేరకు అద్దంకి మినీ బైపాస్ నిర్మాణ పనుల్ని మరింత వేగవంతం చేశారు.

# విజయనగరంలో కొత్త పోలీస్ స్టేషన్లు

విజయనగరం, జనవరి 24(భారత శక్తి):

విజయనగరం జిల్లాలో రెండు పోలీసు స్టేషన్లను ప్రారంభించబోతున్నారు. జిల్లాలో జనాభా పెరుగుదల, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నేపథ్యంలో ఈ 2 కొత్త పోలీస్ స్టేషన్లు త్వరలో ప్రారంభం కానున్నాయి. నెలఖరులోగా కార్యకలాపాలు మొదలయ్యేలా పోలీస్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. విజయనగరంలో ఏళ్ల నాటి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రతిపాదనకు ఆమోదం లభించగా, భోగాపురంలో విమానాశ్రయం కోసం ప్రత్యేకంగా మరో స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇవి శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించనున్నాయి.విజయనగరం జిల్లాలో త్వరలోనే కొత్తగా రెండు పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. జనవరి నెలఖరులోగా ఈ రెండు పోలీస్ స్టేషన్ల కార్యకలాపాలు మొదలవుతాయని అధికారులు తెలిపారు. ఈ మేరకు పోలీస్ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. విజయనగరంలో పెరుగుతున్న జనాభాకు మెరుగైన సేవలు అందించేందుకు గాను అధికారులు ఈ రెండు పోలీస్ స్టేషన్లను ప్రారంభించబోతున్నారు. వీటిలో ఎన్నో ఏళ్ల నాటి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు కూడా ఉంది.

అలాగే, భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉండటం వల్ల.. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని.. ప్రత్యేకంగా మరో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ రెండు స్టేషన్లు ప్రజలకు మరింత చేరువగా ఉండి, శాంతిభద్రతలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు తెలిపారు. విజయనగరంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాలుగా ఎన్నోసార్లు ప్రతిపాదించారు. వీటికి తాజాగా ఆమోదం లభించింది.విజయనగరంలో జనాభా విపరీతంగా పెరిగిపోవడంతో, ప్రస్తుతం ఉన్న రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలకు సేవలు అందించడం కష్టమవుతోందని గుర్తించారు. ఈ నేపథ్యంలో, కేఎల్ పురం, కణపాక ప్రాంతాల్లో కొత్త స్టేషన్ ఏర్పాటుకు స్థల సేకరణ




జరుగుతోంది. నెలఖరులోగా తాత్కాలిక భవనంలో ఈ స్టేషన్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో, అక్కడ ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న భోగాపురం పోలీస్ స్టేషన్‌తో పాటు, విమానాశ్రయం పరిధిలో ప్రోటోకాల్, ట్రాఫిక్ నియంత్రణ వంటి ప్రత్యేక అవసరాల కోసం ఈ కొత్త పోలీస్ స్టేషన్ మంజూరైంది. భోగాపురం విమానాశ్రయం పనులు చివరి దశకు చేరుకున్నాయి. తాజాగా నిర్వహించిన ట్రయల్ రన్ కూడా విజయవంతమైంది.

జూలై నుంచి భోగాపురం విమానాశ్రయం సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని.. భోగాపురం విమానాశ్రయంలో విమానాల రాకపోకలు ప్రారంభం కాకముందే, స్టేషన్ ఏర్పాటు, అధికారుల నియామకంపై పోలీస్ శాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఈ రెండు పోలీస్ స్టేషన్ల ఏర్పాటు జరుగుతోందని అధికారులు అంటున్నారు.

# ఫ్రీగా గూగుల్ ఏఐ కోర్సు..

హైదరాబాద్, జనవరి 24(భారత శక్తి):

ఎక్కడ చూసినా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ హవా నడుస్తుంది. ఏఐ స్కిల్స్ ఉన్న వారికే జాబ్ మార్కెట్లో ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగ అవకాశాలు దక్కుతున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్స్, సాఫ్ట్‌వేర్, మీడియా సహా ఏ రంగం చూసినా ఏఐ వాడేస్తున్నారు. ఈ క్రమంలో భారతీయ విద్యార్థుల కోసం గూగుల్ ఏకంగా 3 వేలకుపైగా ఏఐ, టెక్ కోర్సులను ఉచితంగా అందిస్తుంది. ఈ ఏడాది గూగుల్ అందించిన అతిపెద్ద ఏఈ అవకాశాలలో ఇది ఒకటి. చాలా మంది ఇప్పటికే ఏఐ కోర్సుల్లో చేరి నైపుణ్యాలను ఒరిసి పట్టుకుంటున్నారు. గూగుల్ ఆఫర్ చేస్తున్న ఈ కోర్సులు ఎందుకూ పనికిరాని సర్టిఫికెట్ కోర్సులుగా భావిస్తే తప్పులో కాలేసినట్లే. ఎందుకంటే ఇది కేవలం యాదృచ్ఛిక అభ్యాస పోర్టల్ కాదు. నిజానికి ఏఈ, క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి పలు సాంకేతికతలను రూపొందించిన గూగుల్ బృందాలచే రూపొందించబడిన కోర్సులు ఇవి.ప్రముఖ దిగ్గజ టెక్ కంపెనీలైన డెలాయిట్, యాక్సెంచర్‌తో సహా 150కి పైగా కంపెనీలు గుర్తించే నిజమైన సర్టిఫికేషన్‌లు ఇవి. ఈ ప్రోగ్రామ్‌లను పూర్తి చేసిన అభ్యర్థులను మాత్రమే ఈ కంపెనీలు నియమించుకుంటున్నాయి. బిగినర్స్ సర్టిఫికేట్‌లు ? నైపుణ్యం బ్యాడ్జ్‌లు ? గూగుల్ క్లౌడ్ సర్టిలు వంటి మూడు స్థాయిల్లో ఈ కోర్సులను గూగుల్ అందిస్తుంది. ముఖ్యంగా ఏఈ, డేటా, క్లౌడ్, ఆటోమేషన్‌లోని కీలక జాబ్ రోల్స్‌కు ఈ నైపుణ్యాలు చాలా అవసరం. స్కిల్ బ్యాడ్జ్‌లను ప్రారంభ స్థాయి నుంచే సంపాదించవచ్చు. పరిశ్రమ గుర్తింపు పొందినగూగుల్ క్లౌడ్ ధృవీకరణలకు అన్ని విధాలుగా మార్పు చేసుకోవచ్చు. దీనితో పాటు ప్రతి నెలా 35 ఉచిత క్లౌడ్ క్రెడిట్‌లను కూడా పొందొచ్చు.కాబట్టి మీరు కేవలం వీడియోల కోసం మాత్రమే కాదు.. దిగ్గజ టెక్ కంపెనీలు ఫోకస్ చేసే నిజమైన ప్రాజెక్ట్‌లను నిర్మిస్తున్నారు

# జనాభా లెక్కల నోటిఫికేషన్ విడుదల

న్యూఢిల్లీ, జనవరి 24(భారత శక్తి):

దేశవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న జనాభా లెక్కల ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు జనాభా లెక్కల నోటిఫికేషన్‌ను విడుదల చేస్తూ, మొదటి దశలో ఇండ్ల గణన కోసం అడిగే 33 ప్రశ్నల జాబితాను వెల్లడించింది. డిజిటల్ పద్ధతిలో జరగనున్న ఈ భారీ ప్రక్రియ కోసం యంత్రాంగం ఇప్పటికే సిద్ధమైంది. తొలి దశలో మీ ఇంటి పరిస్థితి, కుటుంబ సభ్యుల వివరాలు, వసతులపై దృష్టి సారించనున్నారు.



సర్వేయర్లు అడిగే ప్రశ్నల జాబితా ఇలా ఉంది

ఇంటి నిర్మాణం: ఇంటి గోడలు, పైకప్పు, ఫ్లోరింగ్‌కు వాడిన పదార్థాలు ఏంటి?

నివాస వివరాలు: ఇంటి సంఖ్య, ఇంటి యాజమాన్య స్థితి, కుటుంబంలో నివసిస్తున్న వివాహిత జంటల సంఖ్య, గదుల సంఖ్య.

కుటుంబ పెద్ద వివరాలు: యజమాని పేరు, వారు షెడ్యూల్డ్ లేదా ఇతర వర్గాలకు చెందినవారా అనే సమాచారం.

కనీస వసతులు: తాగునీటి వనరు, నీటి లభ్యత, కరెంటు సౌకర్యం, మరుగుదొడ్డి రకం, డ్రైనేజీ వ్యవస్థ వివరాలు.

వంటగది: వంటకు వాడుతున్న ఇంధనం , వంటగది సౌకర్యం ఉందా లేదా?

డిజిటల్ ఆస్తులు ? ఇతర వస్తువుల వివరాలు

రేడియో- ట్రాన్సిస్టర్, టెలివిజన్.

ఇంటర్నెట్ సౌకర్యం, ల్యాప్‌టాప్, కంప్యూటర్.

మొబైల్ ఫోన్, స్మార్ట్‌ఫోన్ వివరాలు

సైకిల్, స్కూటర్, కారు లేదా వ్యాన్ వివరాలు.

ప్రధానంగా వినియోగించే తృణధాన్యాల వివరాలు

ఎంతమందికి ఒక సర్వేయర్?

ఈ బృహత్తర కార్యాన్ని నిర్వహించడానికి భారత రిజిస్ట్రార్ జనరల్ కఠిన నిబంధనలను రూపొందించారు:

సర్వేయర్లు: 1990 జనాభా లెక్కల చట్టం ప్రకారం ఉపాధ్యాయులు, ప్రభుత్వ గుమస్తాలు, స్థానిక అధికారులను ఎన్యూమరేటర్లుగా నియమిస్తారు.

పని భారం: ప్రతి సర్వేయర్‌కు 700 నుండి 800 మంది జనాభాను లెక్కించే బాధ్యత అప్పగిస్తారు.

పర్యవేక్షణ: ప్రతి ఆరుగురు సర్వేయర్లకు ఒక సూపర్‌వైజర్ ఉంటారు. అత్యవసర పరిస్థితుల కోసం 10శాతం అదనపు సిబ్బందిని రిజర్వ్‌లో ఉంచుతారు.

అధికారులు: జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్లు, మేజిస్ట్రేట్లు ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారు.

మొదటి దశ గృహ గణన పూర్తయిన తర్వాత, రెండవ దశలో అసలైన జనాభా గణన ఉంటుంది. దీనికి సంబంధించిన ప్రత్యేక షెడ్యూల్, నోటిఫికేషన్ తర్వాత విడుదల చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# అసెంబ్లీ పునర్విభజన సాధ్యమేనా

హైదరాబాద్, జనవరి 24(భారత శక్తి):

అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన అంశం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని, మేడ్చల్ మూడు అసెంబ్లీ నియోజకవర్గాలుగా విడిపోతుందని మంత్రి వెంకటరెడ్డి ప్రకటించడంతో జిల్లాలో కొత్త వాటిపై తీవ్ర చర్చ జరుగుతోంది. 2028 వరకు నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందో లేదోనని అనుమానాలు వెలువడుతున్న వేళ మంత్రి వెంకట్ రెడ్డి దీనిపై క్లారిటీ ఇచ్చారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మేడ్చల్ జిల్లా అలియాబాద్ లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహక సమావేశానికి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వచ్చే ఎన్నికల నాటికి మేడ్చల్ మూడు నియోజకవర్గాలుగా ఏర్పడుతుందని అనడమే గాక, రాష్ట్రంలో 153 అసెంబ్లీ నియోజకవర్గాలలో 125 గెలుపొందుతామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. పునర్విభజన జరిగితే 153 కు పెరుగుతాయి. మంత్రికి పక్కా సమాచారం ఉండడం వల్లే క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తోంది.



మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనతో ఆశావహులు ఉత్సాహపడుతున్నారు. తమకు పోటీ చేసే అవకాశం దక్కుతుందని జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన నాయకులు భావిస్తున్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో సుమారు 7 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. మేడ్చల్ నియోజకవర్గం మూడుగా విడిపోతే తమ నియోజకవర్గంలోనూ మూడు ఏర్పడుతాయని కుతుబు ల్లాపూర్ నాయకులు భావిస్తున్నారు. మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్పల్లి నియోజక వర్గాలలోనూ కొత్తవి ఏర్పడనున్నాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ప్రకటించగా, మరికొందరు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి మహిళా బిల్లు ఆమోదించిన సందర్భంలో నియోజకవర్గాల పునర్విభజన చేసి మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించారు. జనాభా గణన ఉన్నందున 2028 అసెంబ్లీ, 2029 పార్లమెంట్ ఎన్నికల వరకు పునర్విభజన పూర్తి కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2001లో చేసిన 84 రాజ్యాంగ సవరణలో 2026 తర్వాత చేపట్టే జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరగాలని అందులో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం 2014 లోని సెక్షన్ 28 (1) ప్రకారం తెలంగాణలో 153 కు, ఆంధ్రప్రదేశ్లో 225 కు పెంచుకునే వెసులబాటు కల్పించారు.దీని ప్రకారం వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు సీట్లు పెరుగుతాయని భావించారు. సుప్రీంకోర్టులో నియోజకవర్గాల పునర్విభజన విషయమై పిటిషన్ దాఖలు అయింది. జన గణన తర్వాతే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో పునర్విభజన ఉంటుందని కేంద్రం కోర్టుకు తెలిపింది. జనగణన పూర్తయ్యే వరకు నియోజకవర్గాల పునర్విభజన ఉండబోదని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం 2027 జూన్ 4న జనగణనకు షెడ్యూల్ ప్రకటించింది. జనగణనకు చాలా సమయం పడుతుందని 2029 ఎన్నికల వరకు పూర్తి కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. 2029 వరకు జనగణన పూర్తి చేసి పునర్విభజన ప్రక్రియ పూర్తి అవుతుందో, ప్రస్తుత నియోజకవర్గాల ఆధారంగానే ఎన్నికలు జరుగుతాయో వేచి చూడాల్సిందే!

# ఏప్రిల్ 19న ఛార్ ధామ్ యాత్ర



న్యూఢిల్లీ, జనవరి 24(భారత శక్తి):

ప్రపంచ ప్రఖ్యాత చార్‌ధామ్ దర్శనం కోసం లక్షలాది మంది భక్తులు ఎదురుచూస్తున్నారు. దేశం నలుమూలల నుంచేగాక ఈ ఆలయాల సందర్శన కోసం విదేశాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తుంటారు. ఇప్పటికే చాలా మంది యాత్రికులు ట్రావెల్స్, రైళ్లు, విమానాల కూడా టికెట్ బుక్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఛార్‌ధామ్‌కు సంబంధించి యాత్రికులకు అక్కడి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2026లో చార్‌ధామ్ యాత్ర గత సంవత్సరం కంటే 11 రోజులు ముందుగానే ప్రారంభమవుతుంది. ఈ యాత్ర ఏప్రిల్ 19న, అక్షయ తృతీయ పవిత్ర పండుగ రోజున, గంగోత్రి, యమునోత్రి పుణ్యక్షేత్రాల తలుపులు తెరవడంతో ప్రారంభమవుతుంది. గత సంవత్సరం (2025), చార్‌ధామ్ యాత్ర ఏప్రిల్ 30న ప్రారంభమైంది. కానీ ఈ సంవత్సరం తేదీల శుభ యాదృచ్ఛికం కారణంగా.. ఏప్రిల్ 19నే యాత్ర సందర్శన ప్రారంభిస్తున్నారు.

ప్రయాణ సమయం పెరగడం వల్ల దేశం, ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే యాత్రికులకు దర్శనం కోసం ఎక్కువ సమయం లభించనుంది. అంతేగాక, స్థానిక హోటళ్ల యజమానులు, టాక్సీ ఆపరేటర్లు, వ్యాపారవేత్తలకు మంచి లాభాలను తీసుకురానుంది. ఈ అదనపు సమయం పర్యాటక వ్యాపారాన్ని గణనీయంగా పెంచుతుందని స్థానికులు చెబుతున్నారు. చార్ ధామ్ యాత్ర ప్రారంభానికి అక్షయ తృతీయ ఒక ప్రత్యేక రోజుగా పరిగణించబడుతుంది. హిందూ పంచాంగం ప్రకారం, అక్షయ తృతీయ వైశాఖ మాసంలోని ప్రకాశవంతమైన పక్షంలో మూడవ రోజున వస్తుంది. 'అక్షయం' అంటే ఎప్పటికీ క్షీణించనది అని ర్థం. గ్రంథాల ప్రకారం.. ఈ రోజున చేసే దానధర్మాలు, జపాలు, పుణ్యకార్యాలు శాశ్వత ఫలాలను ఇస్తాయి. ఈ రోజు సత్య యుగం, త్రేతా యుగాల ప్రారంభంగా పరిగణించబడుతుంది. ఈ రోజు బద్రీనాథ్ ధామ్, గంగోత్రి-యమునోత్రి ద్వారాలు తెరవడానికి అత్యంత పవిత్రమైనదిగా పరిగణిస్తారు. ఎందుకంటే ఇది కొత్త ప్రారంభాలు, శ్రేయస్సును సూచిస్తుంది.గత ఎదురైన ప్రతికూల పరిస్థితులు.. 2025 తీర్థయాత్ర అనేక ప్రతికూల పరిస్థితులు చోటు చేసుకున్నాయి. సరిహద్దు ఉద్రిక్తతలు, తదనంతరం ధరాలిలో ప్రకృతి వైపరీత్యాలు యాత్రికులకు ఆటంకం కలిగించాయి. భద్రతా కారణాల దృష్ట్యా పరిపాలన అనేకసార్లు తీర్థయాత్రను నిలిపివేయవలసి వచ్చింది. ఈ అనుభవాల దృష్ట్యా, ఈసారి పరిపాలనా యంత్రాంగం ఇప్పటికే అన్ని విధాలా అప్రమత్తంగా ఉంది.సన్నాహాలు ముమ్మరంగా.. వాటిపై నిషేధం.. చార్‌ధామ్ యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. తీర్థయాత్రకు సంబంధించిన ప్రాథమిక సన్నాహాల సమీక్షను పూర్తి చేశారు. రోడ్డు మరమ్మతులు, తాగునీటి ఏర్పాట్లు, యాత్రికుల నమోదు కోసం ఒక బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నారు. భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చార్‌ధామ్ ఆలయాల్లో మొబైల్ ఫోన్లను నిషేధిస్తున్న ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది.

# అనర్హులకు ఐఏఎస్ హోదా ?
# పనిచేసిన సామాజిక ఫార్ములా

హైదరాబాద్, జనవరి 24, తాజాగా 16 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే ఇలా ఐఏఎస్ కన్‌ఫర్మ్ అయి న వారిలో చాలా మంది అనర్హులు ఉన్నారని, అయినా.. ఇటు రాష్ట్ర స్థాయిలో పెద్దల ఆశీస్సులు అందుకుంటూ.. ఢిల్లీ స్థాయిలో పైరవీలు చేసుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పైగా అనర్హులకు ఐఏఎస్ హోదా ఇచ్చారంటూ.. అటు రెవెన్యూ శాఖ అధికారుల్లోనూ తీవ్ర అసంతృప్తి వ్యక్తంకావడం గమనార్హం.

× గతంలో రిటైర్డ్‌మెంట్ (60 ఏండ్లు)కు 5 ఏండ్ల కన్నా ముందు ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేయరాదనే నిబంధన ఉండేది. తరువాత దానిని మూడేండ్లకు తగ్గించారు. అయితే తాజాగా ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేసిన జాబితాలో ఇద్దరు అధికారుల పుట్టిన సంవత్సరం 1966 జూన్‌గా ఉంది. అంటే మరో ఆరు నెలల్లో వారు రిటైర్డ్ అవుతారు. మరి వారికి ఎలా వచ్చిందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

– ఏసీబీ, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలు ఎదుర్కొంటున్న అధికారులకు ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేయకూడదనే నిబంధనలు ఉన్నాయి. అయితే తాజాగా కన్‌ఫర్మ్ చేసిన జాబితాలో ఒక అధికారి.. గతంలో ఒక మంత్రి వద్ద పనిచేశాడని, ఆయనపై ఈడీ కేసు నమోద య్యి, విచారణ ఎదుర్కొంటున్నారు. మరి ఆయనకు ఎలా ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేశారనేది కేంద్ర డీవోపీటీ అధికారులకే తెలియాలి. ఇందులో 'రెడ్డి' ఫార్ములా ప్రయోగించారని, అందుకే రాష్ట్రం నుంచి ఆయన పేరు ఢిల్లీకి వెళ్లిందని, అక్కడ కూడా మేనేజ్ చేయడంతో కేసుల విషయాలను పట్టించు కోకుండా ఐఏఎస్ కన్‌ఫర్మ్ అయ్యిందనే ఆరోపణలు బలంగా వినపడుతున్నాయి. పైగా తాజాగా వరంగల్ జిల్లాకు చెందిన ఒక అధికారి ఇంటిపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. వాస్తవానికి ఆ అధికారి పేరు కూడా ఈ జాబితాలో ఉండేందుకు ప్రయత్నించారని.. అయితే ఏబీసీ కేసు ఉండటంతో.. ఆయన పేరును పక్కనపెట్టారని చర్చ జరుగుతోంది. మరి అలాంటప్పుడు ఈడీ కేసు ఉన్న అధికారికి ఐఏఎస్ కన్‌ఫర్మ్ ఎలా చేస్తారంటూ రెవెన్యూ అధికారులే ప్రశ్నిస్తున్నారు.

– వాస్తవానికి ప్రతియేటా ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేయాలంటే.. సీనియారిటీ లిస్ట్‌ను తయారు చేయాల్సి ఉంటుంది. ఇందుకు నోటిఫికేషన్ ఇవ్వాలి. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫైల్ చేయాలి. వాటికి క్లారిఫి కేషన్ తీసుకోవాలి. కానీ ఈ సందర్భంలో మాత్రం ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వలే దు. జాబితా తయారు చేయలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మా త్రం కేంద్రానికి అధికారుల జాబితా వెళ్లింది. వారికే గుడ్డిగా ఐఏఎస్ కన్‌ఫర్మ్‌చేస్తూ.. ఉత్తర్వులు వెలువ డ్డాయి. అంటే తెరవెనుక మతలబు ఏం జరిగి ఉంటుందో ఊహించు కోవచ్చు.

–వాస్తవానికి 1995లో గ్రూప్ 2ఏ కింద (ఏపీపీఎస్సీ) డిప్యూటీ తాసీల్దారులు (నాన్ గెజిటెడ్)గా కొందరు ఉద్యోగంలో చేరారు. నిబంధనల ప్రకారం గ్రూప్– 2ఏ క్యాడర్ అధికారులకు ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేయకూడదు. కానీ ప్రస్తుతం ఐఏఎస్ కన్‌ఫర్మ్ అయినవారిలో పలువురు అధికారులు గ్రూప్–2ఏ అధికారు లే ఉన్నారు. ఇదెలా సాధ్యం.

–తెలంగాణ ఏర్పడిన తరువాత గ్రూప్–1 పరీక్షలు నిర్వహించనందున గతంలో గ్రూప్–2ఏ అధికారులుగా జాయిన్ అయిన వారికి ఐఏఎస్ కన్‌ఫర్మేషన్ కోసం పంపించామని కొందరు సీనియర్ అధికారులు అనడాన్ని రెవెన్యూ అధికారులు ఎత్తిచూపుతున్నారు.

–పలువురు అనర్హులకు, నిబంధనలను పక్కనపెట్టి, లోపాయికారీగా ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేశారంటూ మనీష్‌తివారీ అనే సుప్రీంకోర్టు న్యాయవాది తాజాగా యూపీఎస్‌ఈకి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ప్రకారం.. డిప్యూటీ కలెక్టర్‌గా ఏ తేదీన జాయిన్ అయ్యారనేది పట్టించుకోకుండా ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేశారు. ఉదాహరణగా.. ఒక అధికారి 15.2.2017 నాడు అడ్‌హాక్ పద్ధతిలో డిప్యూటీ కలెక్టర్‌గా జాయిన్ అయ్యారు. అయితే ప్రస్తుతం ఐఏఎస్ కన్‌ఫర్మ్ కోసం సదరు అధికారి జాయినింగ్ తేదీని 1.8.2014 గా చూపెట్టారు. అలాగే మరో అధికారి డిప్యూటీ కలెక్టర్‌గా 12.7.2016 నాడు జాయిన్ అయితే.. 2.6.2014గా చూపెట్టారంటూ న్యాయవాది చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

– పైగా 2014 నుంచి డిప్యూటీ కలెక్టర్ల సీనియారిటీ జాబితాలను తయారు చేయలేదని, ఈ విషయంలో అనేక వివాదాలపై హైకోర్టులోనూ కేసులున్నాయని న్యాయవాది ఫిర్యాదు చేశారు.

– సీసీఎల్ఏ మెమో నెం.సీసీఎల్ఏ–ఎస్ఈఆర్/డీసీఎస్ఎం/04/2024, తేది 6.11.2025 ప్రకారం.. డిప్యూటీ కలెక్టర్ల ప్రమోషన్ ప్యానళ్లను తయారుచేస్తున్నామని, సీనియారిని జాబితా సిద్ధం చేయాల్సి ఉందని తెలిపారు. కానీ ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేస్తూ.. జాబితా వచ్చేసింది. మతలబు ఏమిటి?

– వీటన్నింటిపైనా విచారణ చేయాలని, కన్‌ఫర్మ్‌చేసిన అధికారుల జన్మతేదీ, అపాయింట్‌మెంట్ తేదీ, డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి చెందిన తేదీ, సీనియారిటీ జాబితాలను పరిశీలించాలని సదరు న్యాయవాది ఫిర్యాదు చేశారు.2022 నుంచి 2024 సంవత్సరాలకు సంబంధించి మొత్తం 16 మంది తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీసెస్ అధికారులకు (రెవెన్యూ శాఖ) ఐఏఎస్ కన్‌ఫర్మ్ చేస్తూ ఈనెల 21న కేంద్ర ప్రభుత్వం (డీవోపీటీ) ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో 2022 సంవత్సరానికి సంబంధించి మొత్తం 11 మంది అధికారులు, 2023 సంవత్సరానికి సంబంధించి ముగ్గురు, 2024కు సంబంధించి ఇద్దరు.. మొత్తం 16 మంది అధికారులకు ఐఏఎస్ హోదా ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ జాబితా రిలీజ్ అవుతుండగానే ఒక్కసారిగా విమర్శలు మొదలయ్యాయి.పూర్తిగా నిబంధనలు పక్కనపెట్టి.. తమ అనుకున్నవారి జాబితాను కేంద్రానికి పంపించారని, దీనిపై కేంద్రం విచారించకుండానే జాబితాను అమోదించి.. ఐఏఎస్ హోదా ప్రకటించినట్టుగా రెవెన్యూ ఉద్యోగులే గగ్గోలు పెడుతున్నారు. మొత్తానికి ప్రభుత్వంలో ఉన్న పెద్దవాళ్ల ఆశీస్సులతోనే ఇలా జరిగిందని.. అనర్హులకే అందలమెక్కించారని విమర్శలు వస్తున్నాయి

# ఒక వైపు సొంత జిల్లా..
# మరోవైపు పార్లమెంట్ ఇన్‌చార్జ్ బాధ్యతలు

హైదరాబాద్, జనవరి 24(భారత శక్తి):

రానున్న మున్సిపల్, కార్పొరే షన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పనిచేయడమంటే రెండు పడవల్లో కాళ్లు పెట్టి ప్రయాణించడంలా రాష్ట్ర మంత్రులు భావిస్తున్నా రు. మున్సిపోల్స్‌లో భారీసంఖ్యలో మున్సిపల్, కార్పొరేషన్ స్థానాలు కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ సిద్ధం చేసుకుంది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా కాం గ్రెస్ పార్టీ మంత్రులకు ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించింది. దీంతో సొంత నియోజకవర్గం, జిల్లాలోని మున్సిపాలిటీలను గెలిపించుకోవడంతో పాటు.. మరోవైపు ఇన్‌చార్జ్‌గా ఉన్న పార్లమెంట్ నియోజక వర్గాల్లో పార్టీ విజ యం కోసం మంత్రులు పనిచేయాల్సి ఉంటుంది.అయితే ఈ ఎన్నికల్లో ఒకవేళ ప్రతికూల ఫలితాలే వస్తే, ఆ ప్రభా వం తమపై పడుతుందనే భయం మంత్రులను వెంటాడుతోంది. మం త్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులు.. పురపోరులో పోటీ చేసే ఆశావహుల నుంచి దరఖాస్తులు తీసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో వార్డుకు కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీచేసేవారు పదుల సంఖ్యలో ముందుకొ చ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో మిగతావారిని ఒప్పించి.. ప్రజల్లో పట్టున్న వారినే ఎంపిక చేయాలని పార్టీ పెద్దలు చూచించారు. ఈ విషయంలో ఎంత ప్రయత్నించినా, టికెట్ రానివారు రెబల్స్‌గా బరిలో ఉండేందుకు సిద్ధమవుతారు.ఇలాంటి సమయంలో ఇన్‌చార్జ్‌లుగా ఉన్న మంత్రు లు కీలకంగా వ్యవహారించాల్సి ఉంటుంది. ఒకవేళ రెబల్స్ బుజ్జగింపులకు తలొగ్గకుండా బరిలోనే ఉంటే.. పార్టీ అభ్యర్థుల విజయంపైన ప్రభావం కనిపిస్తుంది. అది ప్రతికూలమైతే, ఫలితాల తర్వాత మిగిలేది తలవంపులేనని మంత్రులు భావిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు.. పురపోరులో జరగకుండా చూ డాల్సి బాధ్యత కూడా మంత్రులపైనే పెట్టా రు. ఇది తమకు ఒక టాస్క్‌గానే ఉంటుందని కొందరు మంత్రులు అంతర్గతంగా ఆందోళన చెందుతున్నారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఒక్కో డివిజన్‌కు ఒక మంత్రికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.దీనితోపాటు 100 ఓట్లకు ఒక పార్టీ నాయకుడిని నియమించడం వల్లే విజయం సాధ్యమైందనే విషయం వారు గుర్తుచేస్తున్నారు. కానీ, మున్సిపల్, కార్పోరేషన్ ఎన్నిక ల్లో ఇటు సొంత జిల్లాలు, అటు ఇన్‌చార్జ్‌గా వ్యవహారించనున్న పార్లమెంట్ నియోజకవర్గాల్లో పార్టీ నాయకులు, కేడర్‌ను సమన్వయం చేయడం, రెండుచోట్లా అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేయడం అంత సులువైన పనేమి కాదనే చర్చ జరుగుతోంది. ఒక్కో పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీలతో పాటు సొంత నియోజకవర్గంలో ప్రచారం చేయడం ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# మహానగర్ విస్తరణకు ఆర్థిక కష్టాలు

హైదరాబాద్, జనవరి 24(భారత శక్తి):

హైదరాబాద్ మహానగర విస్తరణ జలమండలికి కొత్తగా ఆర్థిక కష్టాలు తెచ్చిపెడుతోంది. ఇప్పటికే ప్రతి నెలా రూ.130కోట్ల లోటుతో నడుస్తున్న జలమండలికి కొత్త ప్రాంతాలను తీసుకురావడంతో ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటి వరకు జలమండలి పరిధి అధికారికంగా 1450.2 చదరపు కిలోమీటర్లు. తాజా విస్తరణతో 2,053.2 చదరపు కిలోమీటర్లు కానుంది. విలీనమైన ప్రాంతాల్లో భారీ సంఖ్యలో కొత్త నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంటుంది. సిబ్బందిని అదనంగా నియమించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో జలమండలికి భారీగా నిధులు అవసరం కానున్నాయి. కొత్తగా విలీనమవుతున్న ప్రాంతాల్లో పటిష్టమైన తాగునీరు, మురుగునీటి వ్యవస్థల ఏర్పాటుకు ప్రభుత్వమే ప్రత్యేకంగా నిధులు అందించాలిహైదరాబాద్ నగరంలో పెరుగుతున్న మౌలిక సదుపాయాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే హైడ్రాను ఏర్పాటు చేసినట్టు ప్రకటించిన ప్రభుత్వం.. అదే తరహాలో ప్రజాసమస్యలపై ఫోకస్ పెట్టేందుకు, హైదరాబాద్‌ను మరింత గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు సిద్ధమైంది. జీహెచ్ఎంసీ 300 వార్డులుగా విస్తరించినట్టు ప్రభుత్వం తెలిపింది. ఇప్పుడు అదే తరహాలో జలమండలిని విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు అధికారులు తెలిపారు. ప్రతి ప్రాంతంలోనూ సమస్యలను సూక్ష్మ స్థాయిలో గుర్తించి పరిష్కరించాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అధికారులు అంటున్నారు. జలమండలిని విస్తరణ ద్వారా తాగునీటి సమస్యలు రాకుండా చూడాలన్నదే తమ లక్ష్యమంటున్నారు.నగరంలో 9వేల కిలో మీటర్ల రోడ్లలో 5వేల కిలో మీటర్ల ప్రధాన రోడ్లుండగా, దాదాపు 10వేల కిలో మీటర్ల మేర వర్షం నీటి డ్రైన్లు అవసరం ఉంది. కానీ గ్రేటర్‌లో వెయ్యి కిలో మీటర్లే వర్షం నీటి డ్రైన్‌లు ఉ



న్నాయి. అయితే రోజురోజుకూ కబ్జాలు పెరగడం.. మరో వైపు రోడ్లను విస్తరిస్తున్న క్రమంలో డ్రెయిన్ వాటర్ లైన్లు కనిపించకుండా పోతున్నాయి. ఇక అభివృద్ధి పేరుతో అపార్ట్‌మెంట్లు, కాంప్లెక్స్‌లు, మల్టీప్లెక్స్‌లు షాపింగ్ మాల్స్ ఇలా తదితర వాణిజ్య వ్యాపార భవంతులు వెలుస్తుండటంతో చినుకు పడితే సిటీ రోడ్లన్నీ చెరువులుగా తలపిస్తున్నాయి. కాలనీలు, బస్తీలు నీట మునుగుతున్నాయి. వీటన్నిటినీ కట్టడి చేసేందుకు ప్రభుత్వం హైడ్రాను రంగంలోకి దించింది. హైడ్రాకు వస్తున్న సత్ఫలితాలతో జలమండలి, జీహెచ్ఎంసీ విస్తరణను వేగవంతం చేసింది.కబ్జాదారుల నుంచి నగరాన్ని కాపాడి రాబోయే తరాల వారికి మంచి వాతావరణం, అభివృద్ధితోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం హైడ్రాను 2024, జూన్ 18న ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తక్కువ సమయంలోనే దేశంలో ఏ సంస్థకు ఇంతలా ప్రచారం కాలేదని మేధావులు, రాజకీయ నాయకులు, పండితులు, స్వచ్ఛంధ సంస్థలు, ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. హైడ్రా పనితీరుతో ప్రతి ఒక్కరిలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై అవగాహన వచ్చింది.ఇప్పుడు పార్కులు, నాలాలు, చెరువులకు కబ్జా చేయాలన్నా, అక్రమ నిర్మాణాలు చేపట్టాలన్నా వణుకు పుట్టించారు. అయితే హైడ్రా ఏర్పాటు చేయకముందే కాంగ్రెస్ ప్రభుత్వంలో జీహెచ్ఎంసీని మూడు మహానగర పాలక సంస్థలుగా చేయాలనే ఆలోచన ఉన్నదని విశ్వసనీయ సమాచారం. ఇందులో భాగంగానే మహానగర పాలక సంస్థలుగా విభజించే దిశగా ప్రక్రియ వేగం పుంజుకుంది. అధికారికంగా మూడు కార్పొరేషన్లుగా ప్రకటించకపోయినా, ఆ దిశగా అడుగులు వేస్తోంది. వచ్చే నెల 10వరకు ప్రస్తుత పాలక మండలి పదవీకాలం ఉండటంతో అప్పటిలోపు సిబ్బంది, ఇతరాత్ర విభజన ప్రక్రియను పూర్తి చేయాలనే స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం అందడంతో దానికి అనుగుణంగా అధికార యంత్రాంగం చర్యలను వేగవంతం చేసింది.జీహెచ్ఎంసీ పరిధిలోకి 20 పురపాలికలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు కలిపి మొత్తం 27 పట్టణ స్థానిక సంస్థలను (యూఎల్‌బీలు) విలీనం చేయడంతో హైదరాబాద్ పురపాలనలో ప్రభుత్వం నగర పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఈ విలీనంతో జీహెచ్ఎంసీ 300 కార్పొరేషన్లు, 650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం నుంచి 2,053 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించిందని ప్రచారం జోరందుకుంది.ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించిన హైడ్రా తరహాలోనే జీహెచ్ఎంసీని విస్తరించారు. ఇందులో భాగంగానే హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి మూడు కార్పొరేషన్లుగా విభజించేందుకు అంతా సిద్ధమవుతోంది. అందులో భాగంగానే ఉన్నతా ధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బందిని మూడు కార్పొరే షన్‌లకు విభజన ప్రక్రియను వేగవంతం చేశారు. ఇప్పటికే జోన్లకు జోనల్ కమిషనర్లను నియమించిన ప్రభుత్వం, 60 సర్కిళ్లకు డిప్యూటీ కమిషనర్లు బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయా జోన్‌లకు పరిపాలన, ఆర్థిక, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగాలకు అధికారులు, సిబ్బంది బదిలీలు చేస్తున్నారు.హైడ్రా, జీహెచ్ఎంసీ తరహాలోనే జలమండలిని విస్తరిస్తున్నారు. జోన్లు, సర్కిళ్లు, సబ్ డివిజన్లు, వార్డులుగా సెక్షన్లగా విస్తరిస్తున్నారు. 12 జోన్లు, 60 సర్కిళ్లుగా విస్తరించే అవకాశముంది. 1450.2చ.కి.మీ. నుంచి 2,053.2చ.కి.మీ వరకు సేవలను అందిం చనున్నారు. తాగునీటి నల్లా కనెక్షన్లు 14,43,136, 9055.29 కి.మీ మురుగు నీటి పైపులైన్స్, 4,80,269 మాన్‌హోళ్లుండగా ప్రస్తుతం 583 ఏంజీడీల తాగునీరు సరఫరా చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించిన అనంతరం నివేదిక తయారు చేయనున్నారు. విస్తరణలో భాగంగా ఐదు జోన్ల(సర్కిల్)కు అదనంగా కొత్తగా ఏడు జోన్లను ఏర్పాటు చేశారు.59 సర్కిల్స్ (సబ్‌డివిజన్) ఉండగా కొత్తగా మరొకటి ఏర్పాటు చేశారు. 192 వార్డులు (సెక్షన్) ఉండగా అదనంగా మరో 108 ఏర్పాటు చేశారు. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల వరకు ఉన్న పరిధిని ప్రస్తుతం ఓఆర్ఆర్ వెలుపల కూడా విస్తరించారు. జోనల్ అధికారులుగా చీఫ్ జనరల్ మేనేజర్లు(సీజీఎం) బాధ్యతలు చేపట్టనున్నారు. జోన్ పరిధిలో నాలుగు నుంచి ఆరు సర్కిళ్లు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిసింది. జోనల్ కార్యాలయంలో ఇద్దరు చొప్పున జనరల్ మేనేజర్లు (జీఎంలు) ఉంటారు. ఒక్కో జీఎం రెండు నుంచి మూడు సర్కిళ్లను పర్యవేక్షిస్తారు. సర్కిళ్లలో సర్కిల్ అధికారిగా డిప్యూటీ జనరల్ మేనేజర్లు (డీజీఎంలు) బాధ్యతలు చేపట్టనున్నారు. వారు నాలుగు నుంచి ఐదు వార్డులను పర్యవేక్షించనున్నారు. వార్డు ఆఫీసర్లుగా మేనేజర్లు బాధ్యతలు తీసుకోనున్నారు.లేకపోతే ముందుకు వెళ్లే పరిస్థితి ఉండదని ఉన్నతాధికారులు అభిప్రాయ పడుతున్నారు.

# టీ హబ్ లో 39 సర్కారీ కార్యాలయాలు

హైదరాబాద్, జనవరి 24(భారత శక్తి):


ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాల నుంచి సొంత బిల్డింగుల్లోకి మార్చాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. ప్రజాధనాన్ని ఆదా చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 39 కార్యాలయాలు, విద్యుత్, కాలుష్య నియంత్రణ మండలి, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, ఇతర శాఖల కార్యాలయాలు ప్రభుత్వ భవనాల్లోకి తరలనున్నాయి. టీ-హబ్, గృహకల్ప వంటి చోట్ల వీటికి ప్రత్యేక భవనాలను కేటాయించారు. అద్దెల భారం నుంచి తప్పించుకునేందుకే ప్రభత్వం ఈ నిర్ణయం తీసుకుంది.తెలంగాణ ప్రభుత్వం అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను సొంత బిల్డింగుల్లోకి మార్చాలని ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. పొదుపు చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు బిల్డింగుల్లో ప్రభుత్వ కార్యాలయాలు ఉండటం వల్ల వాటికి భారీ మొత్తంలో అద్దెలు చెల్లించాల్సి వస్తోంది. ఇలా అద్దెల రూపంలో వృథా అవుతున్న ప్రజాధనాన్ని ఆదా చేయాలంటూ హైదరాబాద్ నగరంలోని చీఫ్ ఇంజినీర్ (ఆర్ అండ్ బీ) సమర్పించిన నివేదిక ఆధారంగా సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.ఈక్రమంలోనే జీహెచ్ఎంసీ పరిధిలో ప్రైవేటు భవనాల్లో ఉన్న 39 ఆఫీసులను ప్రభుత్వ బిల్డింగుల్లోకి తరలించాలంటూ సీఎస్ రామకృష్ణారావు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఈ జాబితాలో ఐటీ, పర్యావరణం, రవాణా, రెవెన్యూ, అటవీ, యువజన సర్వీసులు, పౌర సరఫరాల శాఖ, ఆర్థిక శాఖ, మైనారిటీ వెల్ఫేర్ వంటి కార్యాలయాలు ఉన్నాయి. వీటిని అద్దె భవనాల నుంచి ప్రభుత్వ భవనాల్లోకి మారుస్తున్నారు.ఇదిలా ఉంటే.. బైరామల్‌గూడ, బోవరంపేట, హయత్‌నగర్ ప్రాంతాల్లోని విద్యుత్ శాఖ ఆఫీసులతో పాటుగా.. రామచంద్రాపురంలోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జోనల్ ఆఫీస్, ల్యాబ్‌లను.. ఎర్రమంజిల్‌లోని పాత ఆర్అండ్‌బీ ఆఫీసు బిల్డింగ్, మొజాంజాహి మార్కెట్‌లోని తుల్జా గూడా కాంప్లెక్స్‌లోకి మారుస్తున్నారు. వీటితో పాటు బర్కత్‌పురాలో ఉన్న తెలంగాణ ఎండోమెంట్స్ ట్రిబ్యునల్ ఆఫీసును కూడా.. కూడా మొజాంజాహి మార్కెట్, హౌసింగ్ బోర్డు కాంప్లెక్స్‌లో కేటాయించిన భవనంలోకి మార్చనున్నారు.ప్రైవేటు భవనాల నుంచి ఖాళీ చేయిస్తున్న ప్రభుత్వ ఆఫీసుల్లో ఎక్కువ శాతం కార్యాలయాలను.. తెలంగాణ హౌసింగ్ బోర్డుకు చెందిన ఖాళీ భవనాల్లో సర్దుబాటు చేస్తున్నారు. వీటితో పాటు.. ఆర్థిక శాఖ పరిధిలోకి వచ్చే.. ఆర్థిక అసిస్టెంట్ పెన్షన్ పేమెంట్ ఆఫీసుల అడ్రెస్‌లు కూడా మారనున్నాయి.ప్రస్తుతం మోతీగల్లీ, నారాయణగూడ, తార్నాక, చాంద్రాయణగుట్ట వంటి వేర్వేరు ప్రాంతాల్లో అద్దె భవనాల్లో ఉన్న పెన్షన్ పేమెంట్ ఆఫీసులన్నింటినీ.. నాంపల్లి ప్రాంతానికి మార్చనున్నారు. ఈ ఏరియాలోని గాంధీ భవన్ పక్కన ఉన్న 'గృహకల్ప' కాంప్లెక్స్‌లోకి ఈ పెన్షన్ పేమెంట్ కార్యాలయాలను తరలించనున్నారు. వీటితో పాటు మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన నాంపల్లిలో ఉన్న కార్యాలయాన్ని బషీర్‌బాగ్, షక్కర్ భవన్ బిల్డింగ్‌లోకి మారుస్తున్నారు.ఇదిలా ఉంటే ప్రజలతో నిత్యం రద్దీగా ఉండే రిజిస్ట్రేషన్ శాఖ ఆఫీకసులను కూడా అద్దె భవనాల నుంచి సొంత బిల్డింగుల్లోకి మారుస్తున్నారు. నార్సింగి, వట్టినాగులపల్లిలో ఉన్న గండిపేట, శేరిలింగంపల్లిసబ్ రిజిస్ట్రార్ ఆఫీసులతో పాటుగా రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసులను.. రాయదుర్గం పన్మక్తలోని టీ-హబ్ భవనంలోకి తరలించనున్నారు.ఇక కుకట్‌పల్లి సబ్ రిజిస్టార్ ఆఫీసును కేపీహెచ్‌బీ ఫేజ్-1లోని కమర్షియల్ కాంప్లెక్స్‌లోకి మార్చబోతున్నారు. దీంతో పాటుగా బాలానగర్, ఎస్ఆర్ నగర్ ఏరియాల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను వెంగళరావు నగర్‌లోని మెడికల్ డిపార్ట్‌మెంట్ క్వార్టర్స్‌కు తరలిస్తున్నారు. వీటితొ? పాటు ప్రస్తుతం ఐటీ శాఖకు చెందిన ఫైబర్ నెట్ కార్యాలయాన్ని హైటెక్ సిటీలోని నాక్ క్యాంపస్‌కు తరలించనున్నారు.

# విగ్రహాలు ఉండవు.. గంటలూ మోగవు.. సమ్మక్క, సారలమ్మ కంటే ఆమెకే తొలి పూజ..

వరంగల్, జనవరి 24(భారత శక్తి):

దట్టమైన అడవి.. పక్కనే చిలకలగుట్ట.. చెంతనే జంపన్న వాగు.. అలాంటి చోట వెలిశారు సమ్మక్క, సారలమ్మ, జంపన్న, పగిడిద్దరాజు.. తాము వెలసిన ప్రాంతానికి మేడారం అని పేరు పెట్టుకున్నారు. ఏ ముహూర్తంలో అయితే ఆదివాసి దేవతామూర్తులు తమ ప్రాంతానికి మేడారం అని పేరు పెట్టుకున్నారో.. అప్పటినుంచి ఆ ప్రాంతం భక్తజనం గుడారంగా మారిపోయింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వచ్చే జాతర కన్నుల పండువగా సాగుతూ ఉంటుంది. లక్షల మంది భక్తులు ఈ జాతరకు వస్తూ ఉంటారు. తద్వారా ఈ జాతర ఆసియాలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా పేరు తెచ్చుకుంది.మేడారంలో సమ్మక్క, సారలమ్మ కు ప్రత్యేకంగా విగ్రహాలు ఉండవు. అక్కడ గంటలు కూడా మోగవు. వేదమంత్రాలు మచ్చుకు కూడా వినిపించవు. అక్కడ ఉన్నది కేవలం ప్రకృతి మాత్రమే. అ ప్రకృతిలోనే ఆ ఆదివాసి దేవతామూర్తులు కొలువై ఉన్నారు. వాస్తవానికి మేడారాన్ని చాలామంది ఒక జాతరలాగా భావిస్తుంటారు. ఉత్సవం లాగా పేర్కొంటారు. కానీ అక్కడ జరిగేది అంతకుమించి. ఒక రకంగా చెప్పాలంటే లక్షల మంది భక్తుల హృదయాలను కదిలిస్తుంది మేడారం. వారిలో ఆధ్యాత్మిక శక్తిని పెంపొందిస్తుంది ఆ ఉత్సవం. అందువల్లే సమ్మక్క సారలమ్మ గద్దెలను దర్శించుకోవడానికి ఎంతో దూరం నుంచి భక్తులు వస్తుంటారు. గద్దెల వద్ద బంగారాన్ని సమర్పించి తమ మొక్కులు. తీర్చుకుంటారు.

మేడారంలో ధీర వనితలుగా సమ్మక్క, సారలమ్మ రూపాంతరం చెందడం వెనుక అనేక కథలు ఉన్నాయి.



ముఖ్యంగా కాకతీయ సేనలను ఎదిరించడంలో సమ్మక్క వీరత్వాన్ని ప్రదర్శించింది. తమ జాతి కోసం పోరాటాన్ని చేసింది. అందువల్లే ఆదివాసీలు సమ్మక్కను తమ ఇంటి ఆడబిడ్డగా కొలుస్తూ ఉంటారు. వీరత్వానికి సారలమ్మను ప్రతీకగా భావిస్తుంటారు. కాకతీయ సేనలకు వ్యతిరేకంగా సమ్మక్క కత్తి దూసింది. తమ ప్రాంత ప్రజలను కాపాడేందుకు వీర వనితగా అవతరించింది. కొలిచి మొక్కితే కోరికలు తీర్చే తల్లిగా సారలమ్మ రూపాంతరం చెందింది. ఇక సమ్మక్క సోదరి నాగులమ్మ కూడా ఇక్కడ విశేషమైన పూజలు అందుకుంటుంది. సమ్మక్క సోదరి నాగులమ్మ పగిడిద్దరాజును వివాహం చేసుకున్నట్టు ఇక్కడ గిరిజనులు చెబుతుంటారు.

కాకతీయులతో నాడు జరిగిన పోరాటంలో నాగులమ్మ వీరోచితంగా పోరాడింది. ఆ తర్వాత సంపెంగ వాగు (ఇప్పుడు జంపన్న వాగు) లో ఆమె వీరమరణం పొందారు. ఆమె జ్ఞాపకార్థం అక్కడ గద్దె నిర్మించారు. మేడారం జాతర సందర్భంగా తొలి పూజలను నాగులమ్మకే చేస్తారు. నాగులమ్మ గద్దె వద్ద పూజలు చేసిన వారికి సంతాన ప్రాప్తి కలుగుతుందని నమ్ముతుంటారు. అందువల్లే సంతానం లేని వాళ్ళు ఆ గడ్డి వద్ద విశిష్టమైన పూజలు చేస్తారు. జంపన్న వాగులో పుణ్య స్నానాలు చేసి.. సమ్మక్క, సారలమ్మకు మొక్కులు చెల్లించుకుంటారు.

# తెలంగాణలో వీధి కుక్కల హననం.. పోలీసులకు ఫిర్యాదుల వెల్లువ!

హైదరాబాద్, జనవరి 24(భారత శక్తి):

తెలంగాణలో కొన్ని రోజులు వీధికుక్కల అంశం వార్తల్లో నిలుస్తోంది. పంచాయతీ ఎన్నికల సమయంలో బరిలో నిలిచిన అభ్యర్థులు తమను ఎన్నికల్లో గెలిపిస్తే కుక్కలు, కోతులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలు ముగిసిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు కొందరు కోతులను పట్టేవారిని పిలిపించి వాటిని పట్టించి అటవుల్లో విడిలేస్తున్నారు. ఇక కొందరు గ్రామస్తులను ఇబ్బంది పెడుతున్న వీధి కుక్కలకు విషం పెట్టి చంపేస్తున్నారు. దీనిపై ఇటీవలే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణుదేశాయ్, టీవీ యాంకర్, నటి రష్మీ ప్రెస్‌మీట్ పెట్టి మరీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్నీరు పెట్టుకున్నారు. ఈ క్రమంలో జంతు సంరక్షణ సంస్థలు గ్రామ పంచాయతీ నాయకులపై ఆరోపణలు చేశాయి. పోలీసులు ఫిర్యాదులు చేస్తున్నారు. పోలీసులు విచారణ జరుపుతున్నారు.కామారెడ్డి జిల్లా మాచారెడ్డి పోలీసు స్టేషన్ పరిధిలో భవానీపేట, పాల్వంచ, ఫరీద్‌పేట్ గ్రామాల్లో 244 కుక్కలు చంపినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈమేరకు స్టేట్ యానిమల్ ఫౌండేషన్ నుంచి ఏ.గౌతమ్ జనవరి 12న ఫిర్యాదు చేశారు. దీంతో పశు వైద్యులు పోస్ట్‌మార్టం చేసి శాంపిల్స్ ల్యాబ్‌కు పంపారు. సర్పంచుల ప్రమేయం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు.హనుమకొండ జిల్లా శాయంపేట మండలం శాయంపేట, ఆరేపల్లి గ్రామాల్లో 110 కుక్కల మరణాలకు కారణమని తొమ్మిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సర్పంచులు, కార్యదర్శులు ఈ చర్యకు ఒడిగట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదుదారు గౌతమ్ ప్రకారం, స్థానికుల సహకారంతో ఇంజెక్షన్లు ఇచ్చి చంపారు. ఫోరెన్సిక్ రిపోర్టుల అంచనా వేస్తున్నారు.ధర్మపురి మున్సిపాలిటీలో 40 కుక్కలు ఇంజెక్షన్లతో చంపబడ్డాయని ఫిర్యాదు అందింది. మున్సిపల్ సిబ్బంది పనే అనే ఆరోపణలు ఉన్నాయి. యాచారం గ్రామంలో వందల మంది కుక్కలను ట్రాక్టర్‌లో తరలి పూడ్చారు. ఆంధ్ర నుంచి వచ్చిన వ్యక్తులు పని చేశారని స్థానికులు చెబుతున్నారు. రెండు కేసుల్లోనూ విచారణ లేగా ఫిర్యాదుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారుఆరేపల్లి సర్పంచ్ కుమారుడు రాజు మాట్లాడుతూ తాము పిచ్చి కుక్కలు మాత్రవే లక్ష్యంగా చేసుకున్నామని తెలిపాడు. వాటి వ్యాధులు (చర్మ రోగాలు, ఎలర్జీ) పిల్లలు, రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నాడు. ఎన్నికల వాగ్దానాల ప్రకారం చర్య తీసుకున్నామని ఒప్పుకున్నాడు. స్థానికుడు విజయ్ గ్రామస్తుల మద్దతుతో ఈ చర్య అవసరమని సమర్థించాడు. రోగ వ్యాప్తి ఆంక్షలు పెరిగాయని చెప్పారు.కేసులు బీఎన్ఎస్ సెక్షన్ 325, జంతు క్రూరత్వ నిరోధక చట్టం సెక్షన్ 11 కింద నమోదయ్యాయి. తెలంగాణలో 2022?2024 మధ్య కుక్క కాటు కేసులు 92,924 నుంచి 1,21,997కి పెరిగాయి. రేబీస్ మరణాలు లేకపోయినా, సమస్య తీవ్రమైంది. అయితే జంతు ప్రేమికులు చట్ట ఉల్లంఘనలకు శిక్ష పడాలని డిమాండ్ చేస్తున్నారు.

# బీఆర్ ఎస్ లో అసమ్మతి సెగలు.. జనసేన పార్టీలో చేరిన చొప్పదండి నియోజకవర్గం బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు

చొప్పదండి జనవరి 24(భారత శక్తి):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధి పనులు, తెలంగాణా రాష్ట్రంలోని ప్రముఖ ప్రసిద్ధ పుణ్య క్షేత్రం జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి 35 కోట్ల పైగా రూపాయల నిధులు తీసుకు రావడాన్ని చూసి తెలంగాణలో పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నడవాలని ,జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మొగిలిపాలెం రమేష్ (కొడిమ్యాల), రాష్ట యువ జన నాయకులు రవీందర్ రెడ్డి ,మాధవరెడ్డి నిర్వహించన సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు శివారెడ్డి చల్లా ఆధ్వర్యంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్ళూరి మరియు రాష్ట ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ గార్ల సమక్షంలో జనసేన పార్టీలో చేరినట్లు తెలిపారు, వారితో పాటు సినియర్ బీ ఆర్ ఎస్ నాయకులు తడగొండ నర్సింగ్ బాబు(జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ మెంబర్)కట్కూరి మల్లేశం (ఉదయ్ కట్కూరి ఫౌండేషన్ చైర్మన్ ), మాజీ ఉపసర్పంచ్ దర్మేందర్ వీరితో పాటు 50మంది నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరటం జరిగిందని తెఇపారు.ఈ కార్యక్రమలో జనసేన పార్టీ రాష్ట నాయకులు నల్ల సురేష్ రెడ్డి , బండి నరేష్ , విద్యార్థి నాయకులు పెంటాల



మహేష్, రాష్ట , జిల్లా నాయకులు పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ సందర్బంగా జనసేన పార్టీలో చేరిన మొగిలి పాలెం రమేష్ మాట్లాడుతూ టీ ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి సామాన్య కార్యకర్తగా ఉండి చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కు నిరంతరం వెన్నంటి ఉండి తన గెలుపు కొరకు కుటుంబ సభ్యుడిగా ఉన్నప్పటికీ తగిన గుర్తింపు ఇవ్వలేదని మనస్థాపం చెంది జనసేన అధినేత ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ సిద్దాంతాలు చూసి జనసేన పార్టీలో తనతో పాటు 20 మంది వరకు చేరినట్లు తెలిపారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు



పోరుమామిళ్ల, (భారతశక్తి ప్రతినిధి) జనవరి 24: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని పోరుమామిళ్ల పట్టణం పండుగ వాతావరణంతో పసుపు వర్ణం దాల్చింది. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న విశాల ప్రాంగణంలో రోడ్ డెవలప్మెంట్ ట్రాన్స్?పోర్ట్ డైరెక్టర్ రంతు, పోరుమామిళ్ల సింగిల్ విండో చైర్మన్ కల్లూరి కృష్ణారెడ్డి, ఎంపిటిసి కల్వకూరి రమణ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.

ఈ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుంచి వేణుగోపాల స్వామి గుడి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వందలాది బైక్?లతో, నినాదాలతో సాగిన ఈ ర్యాలీ పట్టణ వీధులను మార్మోగించింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన నారా లోకేష్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేసారు.

తదనంతరం తెలుగు తమ్ముళ్లు కలసి నారా లోకేష్ 43వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా సుమారు 40 కేజీల భారీ కేక్?ను కట్ చేసి లోకేష్ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

అలాగే బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు, ఫలాలు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం అందరి మనసులను హత్తుకుంది.

ఈ వేడుకలకు నియోజకవర్గం లోని పలు ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు తరలివచ్చి పాల్గొనడంతో పోరుమామిళ్ల పట్టణం పసుపు జెండాలతో, నినాదాలతో హోరెత్తింది. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి లోకేష్?కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో

టీడీపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ ట్రాన్స్?పోర్ట్ డైరెక్టర్ రంతు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సీతా వెంకటసుబ్బయ్య, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మెన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, పోరుమామిళ్ల సింగిల్ విండో ఛైర్మెన్ కల్లూరు కృష్ణారెడ్డి, కాశినాయన మండల తెలుగు యువత అధ్యక్షుడు పంగా రవీంద్రారెడ్డి, ఇమామ్ హుస్సేన్, రామ సుబ్బారావు, ఎంపీటీసీ కలవకూరి రమణ, మురుకూటి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధే భవితకు భరోసా – గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సీనియర్ డేటా సైంటిస్ట్ ప్రవీణ్ కుమార్



సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, జనవరి 24:

పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా కృత్రిమ మేధస్సు, డేటా సైన్సులో నైపుణ్యాభివృద్ధి సాధించాలని, అప్పుడు ఉద్యోగాలే మనను వెతుక్కుంటూ వస్తాయని ఆమ్జెన్ ఇండియా సీనియర్ డేటా సైంటిస్ట్, ఏఐ లీడ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణితం, గణాంకాల విభాగం ఆధ్వర్యంలో 'నేర్చుకోవడానికి, నిర్మించడానికి, వినియోగించడానికి అవసరమైన కృత్రిమ మేధస్సు ప్రాథమికాంశాలు' అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. డేటా సైన్స్, అనలిటిక్స్, కృత్రిమ మేధస్సులో దాదాపు 14 ఏళ్లకు పైగా ఆయనకున్న పరిశ్రమ అనుభవాన్ని ఉపయోగించి, ప్రవీణ్ కుమార్ వాస్తవ ప్రపంచంలో కృత్రిమ మేధస్సు పరిష్కారాలను నేర్చుకోవడం, నిర్మించడం, వినియోగించుకోవడంపై ఆచరణాత్మక విధానాలతో కూడిన విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. పరిశ్రమ అంచనాలు, ఆరోగ్య సంరక్షణ, కేంద్రీకృత కృత్రిమ మేధస్సు వినియోగం, జనరేటివ్ ఏఐలో ఉద్భవిస్తున్న ధోరణులను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఇది విద్యార్థులకు ఆ రంగంలో ప్రస్తుత, భవిష్యత్తు అవకాశాలపై స్పష్టమైన దృక్పథాన్ని ఏర్పరచింది. ఈ కార్యక్రమంలో గీతం, ఇతర కళాశాలల ఎమ్మెస్సీ డేటా సైన్స్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు దాదాపు 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ బీ.ఎం.నాయుడు, ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా హాజరయ్యారు. పరిశ్రమ–విద్యా సహకారాన్ని బలోపేతం చేయడంలో గీతం నిబద్ధతను వారు ప్రోత్సహించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని గణిత, గణాంక విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి సమన్వయం చేశారు.

# రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం: ఎమ్మెల్యే పాయం, డిఎస్పి రవీంద్ర రెడ్డి.

మణుగూరు, జనవరి 24 (భారతశక్తి):

రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే లక్ష్యంతో ఆరైవ్–అలైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు డిఎస్పీ వంగా రవీందర్ రెడ్డి తెలిపారు. సమితిసింగారం గ్రామపంచాయితీ లోని అశోక్ నగర్ లో గల కిన్నెర కల్యాణ మండపంలో ఆటో, ట్రాక్టర్, ఆర్టీసీ డ్రైవర్లకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపరాదని, అతివేగం, హెల్మెట్ , సీటు బెల్ట్ ధరించకపోవడం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చునని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగబాబు, ఎస్ఐలు నగేష్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులకు ఆకట్టుకునేలా ట్రైబల్ మ్యూజియం రూపకల్పన –ఐటీడీఏ పిఓను అభినందించిన జ్యుడీషియల్ మెజిస్ట్రేట్

భద్రాద్రి జిల్లా బ్యూరో, (భారతశక్తి)జనవరి 24: గిరిజనుల జీవనశైలి, సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు పర్యాటకులకు ప్రతిబింబించేలా, ఆకట్టుకునేలా మ్యూజియం రూపకల్పన చేసిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు వెంకట్రావు స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ అన్నారు. శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలానికి చెందిన బి వెంకట్రావు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కుటుంబ సభ్యులు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ట్రైబల్ మ్యూజియంను సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనానికి రావడం జరిగిందని, ఇక్కడ దర్శనీయ స్థలాలు ఏమున్నాయని వాకబ్ చేయగా ఐటీడీఏ ప్రాంగణంలో గిరిజనులకు సంబంధించిన ట్రైబల్ మ్యూజియం ఉందని తెలపడంతో రావడం జరిగిందన్నారు. మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల జీవన విధానాలు, సాంస్కృతి సాంప్రదాయాలు, పాతకాలపు గిరిజనుల పనిముట్లు పొందుపరిచిన కళాఖండాలు చాలా బాగున్నాయి అని అన్నారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు, చిన్నపిల్లలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను అర్థమయ్యే విధంగా తెలుగులో మరియు ఇంగ్లీషులో ముద్రించి ప్రదర్శించడం వలన పర్యాటకులకు పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతుందన్నారు.



మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం సందర్శకులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వాహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందన్నారు. గిరిజన మ్యూజియం సందర్శించగానే జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ మనస్సులోని భావాలు తెలిపారు. గిరిజన జీవన విధానంలోని పురాతన వస్తువులు, స్మారక చిహ్నాలను సమీక్షించడం, చూడడంలో మేము గొప్ప సమయాన్ని గడిపమన్నారు. వారు జీవించిన విధానాన్ని చూసి ఆశ్చర్యపోయామన్నారు. గిరిజన జీవన శైలిని పరిరక్షించి, దానిని ప్రజలందరికీ అందుబాటులో ఉంచడంలో ఐటీడీఏ విభాగము తీసుకున్న గొప్ప చొరవ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం నిర్వాహకులు వీరాస్వామి, మాధవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలికల దినోత్సవం




కడప, భారత శక్తి ప్రతినిధి, జనవరి 24: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా, డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప సూచనల మేరకు సెక్రటరీ–కం–సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప "బాలిక దినోత్సవం" సందర్భంగా కడప నగరం ఎర్రముక్కపల్లి నందు గల గాంధీనగర్ హై స్కూల్ నందు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో బాలికల హక్కులు, విజయాలు మరియు సవాళ్లను గుర్తించడానికి అంకితమైన రోజుగా జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ అవగాహన కార్యక్రమం లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి, బాలికల విద్యకు మద్దతు ఇవ్వడానికి మరియు వారిని ప్రభావితం చేసే వివిధ సామాజిక సమస్యలను పరిష్కరించడానికి సమాజాలు మరియు పాఠశాలలను ప్రేరేపిస్తుంది,

మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ 2008 లో దీనిని ప్రారంభించింది.

జాతీయ బాలికా దినోత్సవం 2026 యొక్క ప్రధాన సందేశం బలంగా మరియు స్పష్టంగా ఉంది:

ప్రతి ఆడపిల్ల పుట్టడానికి, సురక్షితంగా జీవించడానికి, విద్యను పొందడానికి, స్వేచ్ఛగా కలలు కనడానికి మరియు ఆత్మవిశ్వాసంతో నడిపించడానికి హక్కు కలిగి ఉండాలి.

2026 జాతీయ బాలికా దినోత్సవం యొక్క థీమ్ ఏమిటి?

2026 జాతీయ బాలికా దినోత్సవం అధికారిక ఇతివృత్తాన్ని మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఇంకా ప్రకటించలేదు . అయితే, ఇటీవలి సంవత్సరాలలో ఈ దినోత్సవం బాలికలను శక్తివంతం చేయడం మరియు వారి విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తు విజయానికి సమాన అవకాశాలను సృష్టించడంపై దృష్టి సారించింది – ఉదాహరణకు, 2025లో ఇతివృత్తం "ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలను సాధికారపరచడం."

సంవత్సరాలుగా థీమ్?లు మరియు మారుతున్న దృష్టి

ప్రతి సంవత్సరం, జాతీయ బాలికా దినోత్సవం సమాజంలో బాలికల మారుతున్న అవసరాలను హైలైట్ చేసే ఒక థీమ్?ను కలిగి ఉంటుంది. గత ఇతివృత్తాలు విద్య, భద్రత మరియు అవకాశాలను నొక్కి చెప్పే "ఉజ్వలమైన రేపటి కోసం బాలికలను సాధికారపరచడం" వంటి ఆలోచనలపై దృష్టి సారించాయి.

జాతీయ బాలికల దినోత్సవం ప్రాధాన్యతను తెలియజేశారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024: లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987, బాలల మరియు కౌమార లేబర్ చట్టం 1986, బాలల హక్కుల పరిరక్షణ చట్టం 2005, పిల్లల నిషేధ వివాహ చట్టం 2006 బాల్య న్యాయ చట్టం 2015 ఉచిత మరియు నిర్బంధ విద్య కోసం పిల్లల హక్కు చట్టం 2009 లైంగిక నేరాల నుంచి పిల్లల సంరక్షణ చట్టం 2012 పిల్లల కోసం జాతీయ విధానం 2013 మిషన్ వాత్సల్య పథకం 2022 మోడల్ పోస్టర్ కేర్ మార్గదర్శకాలు 2024 పథకం కింద చర్యలు, సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలకు న్యాయ సేవలు న్యాయ సేవలు ప్రదాతలు మరియు సంస్థల బాధ్యతలు మొదలుకు వాటిని వివరించారు. 18 సంవత్సరముల లోపు బాలల అందరికీ సెక్షన్ 12 (1) (ఌ) న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ప్రకారం ఉచిత న్యాయ సహాయం అందజేయబడుతుంది. జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) ఆక్ట్ 2015 గురించి వివరించారు, పిల్లలకి ఉచిత న్యాయ సహాయము సలహా అందజేయబడుతుంది, భారత రాజ్యాంగంలోని అధికరణము 21 ఏ ప్రకారము 6 నుండి 14 సంవత్సరముల లోపు బాల బాలికలకు ప్రభుత్వము ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించవలెను, అధికరణ 24 ప్రకారం 14 సంవత్సరముల లోపు పిల్లలు కర్మాగారాలలో గాని గనులలో గాని మరియు ప్రమాదకరమైన ఇతర ఉద్యోగాలలో గాని నియమించడం నిషేధించడం అయినది, అధికరణ 51 ా ఎ ప్రకారము తల్లిదండ్రులు లేదా సంరక్షకులు 6 నుండి 14 సంవత్సరముల మధ్య ఉన్న తమ తమ పిల్లలకు లేదా రక్షణలో ఉన్న పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ఉంది, ప్రీ నటెల్ డయాగ్నొస్టిక్ టెక్నిక్ చట్టం 1994, గార్డియన్స్ వార్డ్ యాక్ట్ 1890, బాల బాలికలను లైంగిక నేరల భారీ నుండి రక్షణ కల్పించే చట్టం 2012 ను తీసుకురావడం జరిగినది. ఈ చట్టంలో సెక్షన్ 40 ప్రకారము ఎటువంటి కుటుంబాలు లేదా సంరక్షకుడు ఒకేలను నియమించుకునే స్తోమత లేని పక్షంలో న్యాయ సేవాధికార సంస్థ వకీలను నియమిస్తుంది. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ను వివరించారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళలకు 181, సీనియర్ సిటిజనులకు 14567 టోల్ ఫ్రీ నెంబర్ లపై అవగాహన కలిగించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ బాబా ఫక్రుద్దీన్, సెక్రెటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్, డిఎల్ఎస్ఎ కడప, ఎస్ శంషుద్దీన్ డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కడప, శ్రీమతి రమాదేవి ఐసిడిఎస్ సిడిపిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ కడప, శ్రీమతి శోభారాణి డీసీపీవో కడప, వి చిన్న పెద్దయ్య సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వన్ టౌన్ కడప, శ్రీమతి నాగమణి హెడ్మాస్టర్ గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్, కడప అలాగే ఎల్ఈడి సి ఎస్ వారు, పారాలిగాలు, వాలంటీర్ టీచర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో పోటీ పరీక్షల ఉచిత శిక్షణ

## – కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆర్. పాండు
## – ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి
## – జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆర్ .పాండు



సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, జనవరి 24:

గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ , కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షలకు స్థానిక టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్లో ఫౌండేషన్ కోర్సు ద్వారా 5 నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా అడిషనల్ ఆర్.పాండు అన్నారు .శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి , స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.శ్రీకాంత్ లతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు . ఈ నెల 30 వ తేదీ వరకు దరఖాస్తు లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా లోని డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో ్ఠంర్బ౧ఎఠవతీఠశ్రీవ. ఠశీ.ఱఅ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 8 న సిద్దిపేట ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఎంట్రన్స్ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా , మెరిట్ ఆదరంగా ఎస్సీలకు 75, బీసీ లకు 15 , ఎస్టీ లకు 10 శాతం సీట్లు కేటాయిస్తారని చెప్పారు ఇందులో ఫిజికల్ హ్యాండీక్యాప్ అభ్యర్థులకు 5, మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తారని చెప్పారు 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు., ఈ కార్యక్రమంలో జిల్లా విద్య శాఖ అధికారి. వెంకటేశ్వర్లు.జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి. అఖిలేష్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న 25 ప్రముఖ కంపెనీలతో మెగా జాబ్ మేళా: జిల్లా ఉపాధి అధికారి

వై.ఎస్.ఆర్. కడప, జనవరి 24(భారత శక్తి):

ఏపీఎస్ ఎస్ డి సి మరియు డాన్ బాస్కో (డాన్ బోస్కో), ఐటీఐ జిల్లా ఉపాధి కార్యాలయం వారి ఆధ్వర్యం లో ఈ నెల 28 న బుధవారం ఉ. 9:30 గంటలకు డాన్ బాస్కో ఐటీఐ కాలేజ్, సాంధ్య సర్కిల్ సమీపంలో,రైల్వే స్టేషన్ రోడ్, కడప, వై.ఎస్.ఆర్ జిల్లా నందు 25 ప్రముఖ కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించబడుతున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సురేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రిజిస్ట్రేషన్ లింక్:https://naipunyam.ap.gov.in/user-registration ప్రముఖ 25 కంపెనీలలో వివిధ హోదాలలో పని చేయుటకు అర్హతలు: ౯ా.౯ా.జ, ఐ.టి.ఐ., ఇంటర్మీడియట్, డిప్లమో, ఏదైనా డిగ్రీ, ఏదైనా పీజీ, ఏదైనా ఫార్మసీ. వయస్సు: 18 నుంచి 35 సంవత్సరాలు గల అభ్యర్థులు నెలకు రూ. 12,500/- నుంచి రూ. 30,000/- వరకు హోదాను బట్టి వేతనం ఇవ్వబడుతుందని అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు, ఫోటోలు తీసుకొని రావలెనని,ఆసక్తిగల మహిళా మరియు పురుష అభ్యర్థులు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొని తమ అర్హతకు తగిన ప్రైవేట్ ఉద్యోగాన్ని పొందవలసిందిగా జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉపాధి కూలీల భద్రత మా లక్ష్యం

## -ఉపాధి రహిత చట్టంగా విబి జీరాంజీ పాలసీ
## -నూతన విధానాన్ని సవరించే వరకు పోరాడుతాం
## -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



ఆదిలాబాద్ జిల్లా, జనవరి 24 (భారత శక్తి):

ఉపాధి హామీ కూలీల పొట్టగొడుతూ ఉపాధి లేని చట్టాన్ని కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ తీసుకువచ్చిందని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుంటూ, కూలీల కనీస వేతనాలపై పోరాడుతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి పేర్కొన్నారు. బోథ్ మండలంలోని అందూర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ పెందుర్ పృథ్వీరాజ్ అధ్యక్షతన గ్రామ ప్రజలతో మన్రేగా సంగ్రామ్ బచావో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మాట్లాడుతూ నూతనంగా తీసుకువచ్చినటువంటి చట్టంలో 2047 వరకు మాత్రమే ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారని, కనీస వేతనాల్ని రాష్ట్రాలు నిర్ణయించే అధికారాన్ని తీసేసి కేంద్రమైన నిర్ణయిస్తుందని దీనివల్ల తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ వంటి రాష్ట్రాలు నష్టపోతాయని, కనీస వేతన నిర్ణయమండలి ద్రవయోల్బణం స్థాయిని బట్టి నిర్ణయించే అధికారం రాష్ట్రాల దగ్గర ఉందని దాన్ని నూతన చట్టంలో పొందుపరచలేరని విమర్శించారు. ఏ రాష్ట్రాలకు ఎన్ని నిధులు ఇవ్వాలని కేంద్రమే నిర్ణయించుకొని తాము అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఎక్కువ నిధులు కేటాయించే అవకాశం ఉందని దీనివల్ల మిగతా రాష్ట్రాలు నష్టపోతాయని తెలిపారు, ఉపాధి చట్టంలో మహాత్మా గాంధీన పేరు తొలగించినంత మాత్రాన ప్రజల గుండెల్లో నుంచి ఆయన్ని ఆయన ఆశయాలని ఆయన సూచించిన భావజాలాన్ని ఎవరు చెరిపి వేయలేరని తెలిపారు. వి బి జి రామ్ జి చట్టం రద్దయేంతవరకు వివిధ రూపాలలో కాంగ్రెస్ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేస్తూ ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు, కుచులాపూర్ ఉపసర్పంచ్ సుద్దుల అరుణ్ రెడ్డి, ఆదివాసి కాంగ్రెస్ మండల వైస్ చైర్మన్ ఉమేష్ జాదవ్, మండల సీనియర్ నాయకులు చౌహాన్ దేవిదాస్, గ్రామ పటేల్, పలువురు వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న బాలుడికి ఎమ్మెన్నార్ యువసేన ఆర్థిక సహాయం



సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, జనవరి 24:

గుమ్మడిదల మున్సిపల్ కేంద్రానికి చెందిన తుల్జాపూర్ సచిన్ కుమారుడు గత కొన్ని రోజుల క్రితం వేడి నీరు చర్మంపై పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెన్నార్ యువసేన వ్యవస్థాపకులు మూడుచింతల నరేందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. బాలుడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పిస్తూ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు. యువసేన తరపున పేద కుటుంబాలకు అండగా ఉంటానని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు తులసీదాస్, నాయకులు ఆంజనేయులు రవీందర్ రెడ్డి రాజిరెడ్డి రాహుల్ యాదవ్ కర్ణాకర్ సంతోష్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి కుమార్ హరీష్ అజర్ అశోక్ యాదగిరి సురేష్ దినేష్ రాజేందర్ అనిల్ దిగంబర్ యువరాజ్ శుభం కిషన్ బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టోల్ ప్లాజా వద్ద రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, జనవరి 24:

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గుమ్మడిదల మున్సిపాలిటీలో మల్లారెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో టోల్గేట్ వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ మెడిసిన్ హెచ్ ఓ డాక్టర్ సుష్మ మాట్లాడుతూ... ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సీటు బెల్టు హెల్మెట్ తప్పకుండా ధరించాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రతను పాటించి సురక్షిత ప్రయాణాలతో గమ్యస్థానాలకు చేరాలని సూచించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత అంశాలను సూచిస్తూ వైద్య బృందం సిబ్బంది ఫ్లెక్సీలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆర్ హెచ్ టి సి ఇంచార్జ్ డాక్టర్ త్రివేణి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అభిషేక్ ఎమ్మెస్ డబ్ల్యూ




మహేందర్ జూనియర్ డాక్టర్లు సిబ్బంది టోల్ ప్లాజా నిర్వాహకులు, వాహనదారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన సహారా ఇంక్లూజివ్ స్కూల్

## వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం

సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, జనవరి 24:

సంగారెడ్డి పట్టణం హాస్టల్ గడ్డ లోని సహారా ఇంక్లూజివ్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో సరస్వతి మాతను ఘనంగా పూజించి ప్రార్థించారు. అనంతరం విద్యార్థులతో అక్షరాభ్యాసం నిర్వహించి పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం చే గుర్తింపు పొందిందని పాఠశాల ప్రత్యేకతలు ఆర్టిజం సెరిబ్రల్ పాలసీ మేదస్సు లోపంతో పాటు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం ఈ పాఠశాల అంకిత భావంతో పాఠశాల కొనసాగుతుందన్నారు. అదేవిధంగా ఎటువంటి ట్యూషన్ ఫీజు లేకుండా ఉచిత విద్య అందిస్తామని వీటితోపాటు పిల్లలకు అవసరమైన ఫిజియోథెరపీ స్పీచ్ తెరపి బిహేవియర్ తెరపి ఆక్సిపేషనల్ తెరపి సేవలను కూడా ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. పిల్లల రవాణా సౌకర్యం కోసం పాఠశాల నుంచి ఇంటి వరకు తిరిగి పాఠశాల వరకు ఎలక్ట్రిక్ బస్సు ఆటో ద్వారా పికప్ అండ్ డ్రాప్ సౌకర్యాన్ని కల్పించడం



గమనించాలన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# మితిమీరుతున్న భూ మాఫియా ఆగడాలు.!

## -రాత్రికిరాత్రే కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములు.!
## -తహశీల్దార్ కార్యాలయమే కేంద్రంగా భూ అక్రమాలు.!
## - కబ్జాల కోసం అధికారులతో మిలాఖత్.!
## -భూ అక్రమాలపై భగ్గుమంటున్న మహిళా సంఘం



మణుగూరు, జనవరి 24 (భారతశక్తి): మండలంలోని రెవెన్యూ అధికారుల అండదండలతో భూ మాఫియా ఆగడాలు మితిమీరిపోతున్నాయని రేణుకా అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. శనివారం రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో మహిళ మండలి కార్యకర్తలతో సరోజ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూములకు ఏర్పాటు చేసిన బోర్డులు కబ్జాలకు గురై రాత్రికి రాత్రే మాయం అవుతున్న నేపథ్యంలో రెవెన్యూశాఖపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆమె ఆరోపించారు. రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తిపడి ప్రభుత్వ భూములను బడా బాబులకు ధారాదత్తం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులు తక్షణమే నిజానిజాలను వెలుగులోకి తేవాలని పూనెం సరోజ డిమాండ్ చేశారు. గతంలో తహశీల్దార్ గా పని చేసిన రాఘవ రెడ్డి హయాంలో ఈ భూములను ప్రభుత్వ భూములుగా గుర్తించి స్పష్టంగా బోర్డులు ఏర్పాటు చేసినట్లు ఆమె గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం ఆ భూములు ఏమయ్యాయో ఎవరికీ అర్థం కావడం లేదని, ఆ సమయంలో పెట్టిన ఫ్లెక్సీలు నేడు పూర్తిగా కనిపించకుండా పోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూములను అక్రమంగా కబ్జా చేశారా.? లేక ఇతర శక్తుల ప్రమేయంతో బోర్డులు తొలగించారా.? అనే విషయాన్ని ప్రస్తుత తహసీల్దార్?తో పాటు జిల్లా కలెక్టర్ నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని సరోజ పేర్కొన్నారు. ఏజెన్సీ పరిధిలో ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సంబంధించిన అధికారులు స్పందించకపోతే తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ఈ వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవడం ప్రజల హక్కు అని, దీనిపై ఎలాంటి రాజీ ఉండదని పూనెం సరోజ తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండి షబానా, కోరి శ్యామల, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజాత, కన్నాపురం శైలజ, బాడిశ పార్వతి, సౌజన్య డాకూరి తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలి :

## టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి


సంగారెడ్డి,భారతశక్తి ప్రతినిధి,జనవరి 24:

సంగారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా రూ.24 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్?కు శంకుస్థాపన చేశారు. పాఠశాల భవనానికి రూ.14.5 లక్షల వ్యయంతో ప్రత్యేక మరమ్మత్తులు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి ఏది అడిగినా కాదనకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటుఅవసరమైన అన్ని మౌలిక వసతులు అందిస్తున్నామని చెప్పారు. విద్యతోనే సామాజిక మార్పుసాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని సాధించేందుకు పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ భావన ఉండాలని అన్నారు. పదవ తరగతికి మాత్రమే కాకుండా అన్ని తరగతులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి తరగతిలో పది మంది విద్యార్థులతో గ్రూపులు ఏర్పాటు చేసి సబ్జెక్టులపై గ్రూప్ డిస్కషన్ నిర్వహించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో ఈ పాఠశాల నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ల్యాబ్?కు అవసరమైన పరికరాల కొనుగోలుకు నిధులు మంజూరు చేయాలని పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్ కోరారు. ఇందుకు లక్ష రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని తెలియజేయుగా, వాసవి మా ఇల్లు ఎన్జీవో ఆర్గనైజేషన్ తరపున అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనంత తోపాజీ కిషన్ సైన్స్ ల్యాబ్?కు అవసరమైన పరికరాల కొనుగోలుకు కావాల్సినమొత్తం నిధులను అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరి కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి ప్రతి అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని అన్నారు. చాలామంది విద్యార్థులకు సబ్జెక్టులపై అవగాహన ఉన్నప్పటికీ, ఆత్మవిశ్వాసంతో వ్యక్తపరచలేకపోతున్నారని పేర్కొన్నారు. కాన్ఫిడెన్స్?తో చదవడం ఎంతో అవసరమన్నారు. విద్యతో పాటు సామాజిక, నైతిక విలువలను కూడా విద్యార్థులకు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికిఉపాధ్యాయులు నిరంతరం చేయూత

నివ్వాలని సూచించారు. అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని మూడు నెలల్లోపు పూర్తి చేసినట్లు, అలాగే డైనింగ్ హాల్ నిర్మాణాన్ని ఒకటి / రెండు నెలల లోపు పూర్తి చేసి అందించాలని పంచాయతీరాజ్ డీఈ దీపక్?ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ , సంగారెడ్డి మార్కెట్ చైర్మన్ రామచంద్ర నాయక్, ఆర్?సీఓ రాజేశం, పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్, పంచాయతీరాజ్ డీఈ దీపక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తాత వయసున్న వారు అసభ్యంగా ప్రవర్తించారు..

: మౌనీరాయ్ పోస్టు



కర్నాల్ (హరియాణా)లోని ఓ కార్యక్రమంలో ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకుంటూ బాలీవుడ్ నటి మౌనీరాయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వేడుకలో కొందరు ఫొటోల పేరుతో తనపై వేధింపులకు పాల్పడ్డారని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ''కర్నాల్‌లో జరిగిన ఈవెంట్‌లో తాత వయసున్న ఇద్దరు అతిథులు నాతో అసభ్యంగా ప్రవర్తించారు. ఆ సమయంలో వారిపై అసహ్యం కలిగింది. వేదికపైకి వెళుతుండగా ఆ ఇద్దరు, వారి కుటుంబ సభ్యులు (పురుషులు) ఫొటోల పేరుతో నా నడుముపై చేతులు వేశారు. వెంటనే 'సర్ దయచేసి మీ చేతులు తీయండి' అని విజ్ఞప్తి చేశా. అయినా అతడి ప్రవర్తన మారలేదు. స్టేజ్‌పై ఉండగా ఇద్దరు అంకుల్స్ అసభ్యకర రీతిలో సైగలు చేస్తూ ఇబ్బంది పెట్టారు. లో యాంగిల్‌లో వీడియోలు తీశారు. దీంతో ప్రదర్శనను అనుకున్న సమయానికన్నా ముందే ముగించేయాల్సి వచ్చింది. ఇంత జరిగినా వారి కుటుంబ సభ్యులుగానీ ఈవెంట్ ఆర్గనైజర్లుగానీ ఆపే ప్రయత్నం చేయలేదు. నాలాంటి వారికే ఇలా జరిగితే కొత్తగా పరిశ్రమలోకి వచ్చే వారి అమ్మాయిల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండి. అక్కడ నాకు అవమానంగా అనిపించింది. ఈ ఘటనపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నా''. ''మేం నిజాయతీగా పనిచేస్తూ సంపాదించుకునే కళాకారులం. మరొకరి సెలబ్రేషన్స్‌లోనూ భాగం అవుతుంటాం. అయితే, మేం వారి అతిథులమైనా.. వారు మాత్రం మమ్మల్ని ఇలా వేధించడం ఎంతవరకు సమంజసం'' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 'నాగిని' సీరియల్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న మౌనీరాయ్.. 'గోల్డ్', 'మేడిన్ చైనా', 'బ్రహ్మాస్త్ర', 'ది భూత్నీ' తదితర చిత్రాల్లో నటించారు. 'రన్', 'కేజీయఫ్ 1' (కన్నడ), 'వేదా' లాంటి సినిమాల్లో ప్రత్యేక గీతాలతో విశేష క్రేజ్ పొందారు. చిరంజీవి హీరోగా వశిష్ఠ తెరకెక్కిస్తున్న 'విశ్వంభర'లోని స్పెషల్ సాంగ్‌లో మౌనీనే సందడి చేయనున్నారు.

## సరిపడే కథ వస్తే నేనూ... శ్రీవిష్ణు కలిసి నటిస్తాం!



''విజయం విలువ నాకు బాగా తెలుసు. నిర్మాత అనిల్ సుంకర నాకు ఓ గొప్ప విజయాన్నిచ్చారు. తదుపరి ఆయనతో చేయబోయే సినిమాకి రూపాయి కూడా తీసుకోను. హీరో... నిర్మాత కలిసి పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో మేం చూపిస్తాం'' అన్నారు శర్వానంద్. ఆయన కథానాయకుడిగా నటించిన 'నారీ నారీ నడుమ మురారి' విజయోత్సవం ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర సంయుక్తంగా నిర్మించారు. శర్వానంద్‌కు జోడీగా సంయుక్త, సాక్షి వైద్య నటించారు. ఈ విజయోత్సవానికి విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శర్వానంద్ మాట్లాడుతూ ''శ్రీవిష్ణు ఎంతో గొప్ప మనసుతో ఇందులో ఓ చిన్న పాత్రని చేశారు. సినిమానీ, స్నేహాన్ని నమ్మి ఒక హీరో చిన్న పాత్రలో నటించడం అనేది మామూలు విషయం కాదు. మా ఇద్దరికీ సరిపడే కథ వస్తే అనిల్ సుంకర నిర్మాణంలో కలిసి సినిమా చేస్తాం'' అన్నారు. ఈ విజయంతో మరింత బాధ్యత పెరిగిందని, తదుపరి సినిమా ఇంతకంటే ఉత్తమంగా ఉండేలా చూస్తామన్నారు నిర్మాత అనిల్ సుంకర. ఈ కార్యక్రమంలో చిత్రబృందంతోపాటు, దర్శకులు త్రినాథరావు నక్కిన, వశిష్ఠ, నిర్మాత రాజేశ్ దండా తదితరులు పాల్గొన్నారు.

## మాస్ కథతో... మార్చి నుంచే!



విజయవంతమైన 'వీరసింహా రెడ్డి' తర్వాత నందమూరి బాలకృష్ణ గోపీచంద్ మలినేని కలయికలో మరో చిత్రం రానున్న సంగతి తెలిసిందే. బాలకృష్ణ 111వ చిత్రంగా కొన్ని నెలల కిందటే ఆ ప్రాజెక్ట్‌ని అధికారికంగా ప్రకటించారు. ఇక సినిమా పట్టాలెక్కడమే తరువాయి అనుకున్న దశలో... బడ్జెట్ పరిమితుల దృష్ట్యా కథని మార్చాల్సి వచ్చింది. కొన్ని రోజులుగా మరో కథపై దర్శకుడు గోపీచంద్ మలినేని కసరత్తులు కొనసాగిస్తూ వచ్చారు.


# సినిమా

## ఓటీటీలోకి చాంపియన్

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో రోషన్ మేక, ప్రదీప్ అద్వైతం కాంబోలో తెరకెక్కిన స్పోర్ట్స్, పీరియాడిక్ చిత్రమే 'చాంపియన్'. రోషన్ సరసన మలయాళ బ్యూటీ అనశ్వర రాజన్ హీరోయిన్ గా నటించింది. కల్యాణ్ చక్రవర్తి, అర్చన, కోవై సరళ, హర్షవర్ధన్, నరేశ్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించారు. మంచి బజ్ నడుమ గతేడాది 25న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా డీసెంట్ వసూళ్లు అందుకొని విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇక థియేటర్స్ తర్వాత అంతా ఓటీటీ రిలీజ్ కోసం చూస్తుండగా మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. 'చాంపియన్' ఈనెల 29 నుంచి నెట్ ఫ్లిక్స్‌లో రిలీజ్‌కానుంది. తెలుగుతో పాటు తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్‌కు అందుబాటులో రానుంది. ఈ మేరకు సంస్థ ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. ఇక ఈ సినిమాకి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందించగా ప్రియాంక దత్, జీకే మోహన్, జెమినీ కిరణ్ లు నిర్మాణం వహించారు. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిలిం బ్యానర్లపై ఈ ప్రాజెక్ట్ తెరకెక్కింది.



## రాజసం ఉట్టిపడేలా



భాషతో సంబంధం లేకుండా వరుసగా చిత్రాల్లో నటిస్తూ మరింత బిజీగా మారిపోయిన హీరోయిన్ రాశీ ఖన్నా. 'మద్రాస్ కేఫ్' సినిమాతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తెలుగులో 'మనం' మూవీలో కేమియో రోల్ తో ఆకట్టుకుంది. ఆ తర్వాత హీరోయిన్ గా ఊహలు గుసగుసలాడే, జోరు, జిల్, బెంగాల్ టైగర్, సుప్రీం, జై లవకుశ, రాజా ది గ్రేట్, తొలిప్రేమ తదితర చిత్రాల్లో నటించి భారీ పాపులారిటీ అందుకుంది. రాశీ ఖన్నా చివరిగా 'తెలుసు కదా'లో కనిపించింది. ప్రస్తుతం పవన్ కల్యాణ్ తో 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పాటు తమిళంలో ఒకటి, హిందీలో మూడు మూవీస్‌లో నటిస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలో యాక్టివ్ గానే ఉన్న రాశీ ఖన్నా బ్లాస్ట్ అయ్యే అందాలతో కుర్రాళ్లను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. అప్పుడప్పుడు గ్లామర్ ఫొటోలతో కూడా సడన్ సర్ప్రైజ్ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా చీరకట్టులో ఎల్లోరా శిల్పంలా మెరిసిపోతోంది. శారీలో కూడా అందాలను దాస్తూ ఫొటోలకు పోజులిచ్చింది. ఇక ఈ పిక్స్ చూసిన అభిమానులు లవ్, ఫైర్ సింబల్‌తో నెట్టింట తెగ వైరల్ చేస్తున్నారు. ఇంకొంతమంది రాజసం ఉట్టిపడేలా చీర కట్టులో ఆకట్టుకుంటోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు.

## ఫిట్ నెస్ చాలెంజ్






రాజ్ నిడిమోరుతో పెండ్లి తర్వాత సమంత మరింత బిజీగా మారింది. ఒకవైపు సినిమా నిర్మాణం, నటన, వ్యాపార రంగంలోనూ దూసుకెళ్తోంది. 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై ఇప్పటికే ఒక మూవీ చేసి హిట్ కొట్టిన సామ్.. రెండో చిత్రంగా మా ఇంటి బంగారం సినిమాను రూపొందిస్తోంది. అంతే కాదు ఇందులో లీడ్ రోల్ ప్లే చేస్తోంది కూడా. నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌లలో సమంత యాక్షన్ పర్ఫామెన్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక ఫిట్‌నెస్ విషయంలో సమంత ఎంత డెడికేటెడ్ గా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. డైలీ.. జిమ్‌లో వర్కౌట్స్ చేస్తూ వాటికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అభిమానులకు ప్రేరణగా నిలుస్తోంది. తాజాగా ఆమె తాను చేసినట్లే చేయాలని ఓ ఫిట్‌నెస్ చాలెంజ్ విసిరింది. నార్మల్ పుషప్ కాకుండా మోచేతులపై ముందుకు.. వెనక్కి కదలడం, ఎడమ చేతితో కుడి కాలి మోకాలిని, కుడి చేతితో ఎడమ కాలి మోకాలిని తాకడం, ఈ మొత్తం సమయంలో శరీరం నేలను తాకకుండా బ్యాలెన్స్ మెయింటైన్ చేయడం వంటి కఠినమైన నియమాలు ఉన్నాయి. వినడానికి కష్టంగా అనిపించే ఈ చాలెంజ్‌ను సామ్ ఎంతో సులువుగా పూర్తి చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. సమంత షేర్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

### నన్ను పెట్టుకుంటే నీకు డబ్బులు రావు..

## ఆ నటుడి సూచనతో మనసు మార్చుకున్న దర్శకుడు

ఒక సినిమాకు కథ ఎంత ముఖ్యమో నటీనటుల ఎంపిక కూడా అంతే ముఖ్యం. అప్పుడే సాధారణ కథ కూడా అసాధారణ రీతిలో ప్రేక్షకులను అలరిస్తుంది. చాలా తక్కువ మంది దర్శకులు, నటీనటులు మాత్రమే దీన్ని పరిగణనలోకి తీసుకుని చిత్రాలను తెరకెక్కిస్తుంటారు. సరిగ్గా అలాంటి కథలు, పాత్రలతో అలరిస్తుంటారు అక్షయ్ కుమార్. ముఖ్యంగా దేశభక్తి నేపథ్యం, పీరియాడిక్ డ్రామా ఉన్న చిత్రాల్లో తనదైన నటనతో అదరగొడుతుంటారు. అలా ఆయన నటించిన చిత్రమే 'ఎయిర్‌లిఫ్ట్'. 2016లో విడుదలైన ఈ మూవీ తాజాగా పదేళ్లు పూర్తి చేసుకుంది. రూ.30 కోట్ల బడ్జెట్‌తో తీస్తే, రూ.220 కోట్లకు పైగా వసూలు చేసింది. తాజాగా ఈ మూవీ గురించి దర్శకుడు రాధాకృష్ణ మేనన్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో కథానాయకుడు రంజిత్ పాత్రలో అక్షయ్ నటించిన సంగతి తెలిసిందే. అయితే, తొలుత ఆ పాత్ర కోసం ఇర్ఫాన్‌ఖాన్‌ను అనుకున్నారట. కానీ, ఆయన సూచన మేరకే అక్షయ్‌ను ఫైనల్ చేశారట. ''ఈ కథ అనుకోగానే నా మనసులో మెదిలిన నటుడు ఇర్ఫాన్ ఖాన్. సరికొత్త ఆలోచనలను ప్రోత్సహించే నటుల్లో ఇర్ఫాన్ ఉంటారంటూ నిర్మాత నిఖిల్ అద్వాణీ చెప్పడంతో ఇద్దరం వెళ్లి ఆయనను కలిసి కథ చెప్పాం. ఇది విన్న ఇర్ఫాన్ ఏమన్నారో తెలుసా? 'రాజా.. ఇది అద్భుతమైన స్క్రిప్ట్. హాలీవుడ్ స్థాయిలో నీ విజన్‌ఉంది. కానీ, నాతో ఈ సినిమా చేస్తే, నీ విజన్‌కు తగిన స్థాయిలో డబ్బులు రావు. కుదిరితే అక్షయ్‌తో చేయండి.







ఆయన గురించి మీకు తెలుసు కదా! అని సున్నితంగా తిరస్కరించారు' అంటూ దర్శకుడు వివరించారు. ఇర్ఫాన్ కాదనే సరికి నిర్మాత నిఖిల్ అద్వాణీ, సహ నిర్మాత విక్రమ్ మల్హోత్రలు బాలీవుడ్‌లో ఉన్న ఏలిస్ట్ హీరోల్లో ఒకరితో చేద్దామని అనుకున్నారట. ''వేరే సినిమా విషయమై అక్షయ్‌ను కలిసి కథ చెబితే ఆయనకు నచ్చలేదు. 'ఇది అంతగా బాగోలేదు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published & Printed at Sri Muktheswara Publications , D.No.42/51-3,

# ట్రాఫిక్ నియమాలను పాటించడం మనందరి బాధ్యత

*** కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, (భారతశక్తి) జనవరి 24: కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతు బజార్ వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతిష్టాత్మకంగా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన అరైవ్‌అలైవ్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పట్టణ స్థానికులు,వ్యాపారస్తులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రత్యేక రోడ్డు ప్రమాదాలకు గురై చాలామంది తమ ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పోలీసు వారు తీసుకునే చర్యలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రజల ప్రాణాలను కాపాడటంలో భాగంగానే నిత్యం పోలీసులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించే విధంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణించటం వలన




ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. అరైవ్‌అలైవ్ అనే కార్యక్రమంతో ప్రతిష్టాత్మకంగా కేవలం రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కోసం పోలీసులు శ్రమించడం హర్షనీయమని కొనియాడారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న పోలీస్ శాఖకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ ప్రతాప్,3టౌన్ సీఐ శివప్రసాద్, లక్ష్మిదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్, ఎస్సై విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

ఎల్బీనగర్, జనవరి 24 (భారత శక్తి): హయత్నగర్లోని 'కల్వంచ హయత్నగర్ డిపో' వద్ద గల 'అంబర్పేట బాయ్స్-1 మైనార్టీ గురుకుల పాఠశాల'లో పలు తరగతుల ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఈ. సంగమేశ్వర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.5వ తరగతి , ఇంటర్మీడియట్ లో ప్రవేశం పొందేందుకు సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 5 వ తరగతిలో మొత్తం 80 సీట్లు ఉండగా అందులో మైనారిటీలకు (ముస్లింలు, క్రిస్టియన్లు) 60 సీట్లు, నాన్ మైనారిటీలకు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ) లకు 20 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అడ్మిషన్ పొందేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు పూర్తి వివరాలకు (7995057997, 8121163654) నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.



## అన్నా క్యాంటీన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

**: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడప, జనవరి 24(భారత శక్తి) : జిల్లాలోని అన్నా క్యాంటీన్ల నిర్వహణపై వినియోగదారుల నుండి సంతృప్తికరమైన స్పందనలు అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి వివిధ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ డా. నిధి మీనా, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో పేదలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించే అన్నా క్యాంటీన్ల నిర్వహణలో ఆహార నాణ్యత, శుభ్రత, పారిశుధ్య నిర్వహణపై ప్రజల నుండి అందుతున్న స్పందన ఈ స్థాయిలో ఉంది అనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. అలాగే మహిళల భద్రత కోసం ప్రత్యేక చట్టాలు, హెల్ప్‌లైన్‌లు (1091, 181) అమలు, యువతను మాదకద్రవ్యాల నుండి కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు, పోలీసు చర్యలు అలాగే నగరాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచేందుకు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పురపాలక పారిశుద్ధ్య సేవలు, సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన



సంక్షేమ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు, సదుపాయాలు తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సమీక్షించారు. సిఎస్ వీసీ ముగిసిన అనంతరం సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రత్యేక అమలు కార్యక్రమాలతో పాటు జిల్లాలోని అన్ని అన్నా క్యాంటీన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి ఆహార నాణ్యత, రుచి, పారిశుధ్యం తదితర అంశాలపై వినియోగదారులు 100% సంతృప్తి వ్యక్తం చెందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో భోజన, వసతి సదుపాయాలను, పరిశుద్యంను విధిగా నిర్వహించేలా సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీల్లో పరిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే ప్రజారోగ్యం, పారిశుధ్యం, సీజనల్ వ్యాధులపై దృష్టి, మాధకద్రవ్యాల నిరోధం, గ్రామవార్డు సచివాలయాల్లో సేవల మెరుగు.. తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, సీపీవో హజరతయ్య, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పీడి రాజ్యాలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాంక్ష జిల్లా, బ్లాకుల్లో లక్ష్యసాధనకు కృషి చేయండి

**: జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

కడప, జనవరి 24(భారత శక్తి) : ఆకాంక్ష జిల్లా కామా బ్లాకుల్లో నిర్దేశించిన ఇండికేటర్లను అన్ని అన్ని ప్రామాణికాల్లో మెరుగైన ప్రగతిని సాధించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులకు సూచించారు. ఢిల్లీలోని తన కార్యాలయం నుండి నీతి ఆయోగ్ సీఈవో బివిఆర్ సుబ్రహ్మణ్యం "సంపూర్ణతా అభియాన్ 2.0" సమగ్ర లక్ష్య సాధనపై దేశంలోని అన్ని ఆకాంక్ష జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కడప జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. విసి అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ నీతీ అయోగ్ సీఈవో ఆదేశాల మేరకు సంపూర్ణతా అభియాన్ 2.0 ఫోకస్ ఇండికేటర్లు అయిన ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం మరియు సంబంధిత రంగాల సేవలలో మెరుగుదల కోసం సంబంధించిన ఇండికేటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో ఆకాంక్ష జిల్లా మరియు ఆకాంక్ష బ్లాకుల స్థాయిలో ఆయా ఇండిక్టేటర్లలో సేవల మెరుగుపై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులలో అన్ని శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలను తప్పకుండా భాగస్వామ్యం చేయాలన్నారు. అన్ని మండలాలు, క్లస్టర్ గ్రామాల పరిధిలో గర్భిణీలు, బాలింతలకు గుర్తించి అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు పాటించాల్సిన కనీస ఆరోగ్య పరిరక్షణ చర్యలు, బలవర్ధకమైన ఆహారం తీసుకోవడంపై అంగన్వాడీ మహిళల్లో అవగాహన కల్పించాలన్నారు.

*** సంపూర్ణతా అభియాన్ 2.0 ఫోకస్ ఇండికేటర్లు:**

1. ఆరోగ్యం & పోషణ: జన్మించిన పిల్లల బరువు నిష్పత్తి.
   6 నుండి 23 నెలల లోపు పిల్లలకు సరైన ఆహారం అందించడం.
   అంగన్వాడీ కేంద్రాలలో VHSND నిర్వహణ.
   6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలకు ICDS పథకం కింద పోషకాహారం అందించడం.
   అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల కొలత సామర్థ్యం.
   అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు మరియు నీటి సౌకర్యం.
2. విద్య:
   బాలికల మరుగుదొడ్లు ఉన్న పాఠశాలల శాతం.
   పాఠశాలల్లో బాలికల మరుగుదొడ్ల సౌకర్యం.
3. వ్యవసాయం & సంబంధిత సేవలు:
   పశువులకు బోవిన్ టీకాలు వేసిన శాతం.

ఈ మూడు నెలల్లో ప్రతి నెలా ఒక్కో సమావేశాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ఆకాంక్ష జిల్లా అభివృద్ధి పురోగతికి దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, సంబందిత శాఖల జిల్లా అధికారులు, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ఇసుక మాఫియాని అరికట్టాలి

*** పర్యావరణాన్ని కాపాడాలి.**

*** సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా), టిడిపి, బిజెపి డిమాండ్.**

మణుగూరు, జనవరి 24 (భారతశక్తి): ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ఇసుక మాఫియాని అరికట్టాలని, పర్యావరణాన్ని కాపాడాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా), టిడిపి, బిజెపి నాయకులు ఆర్. మధుసూదన్ రెడ్డి, వట్టం నారాయణ దొర, వై పూర్ణచందర్ రావు, పున్నం బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్నేహ ఫంక్షన్ హాల్లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక, ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాల, అక్రమ సరఫరా పై ఉక్కుపాదం మోపాలన్నారు. అక్రమాలను అడ్డుకుంటే ప్రభుత్వ ఆదాయం పెంచవచ్చని 1.3.2025 న హైదరాబాదులో జరిగిన గనుల శాఖ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని గుర్తు చేశారు. ఇది మంచి విషయమే అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పినపాక నియోజకవర్గం లోని మణుగూరు పరిసర ప్రాంతాల్లో ఇసుక దోపిడీకి అవధులు



లేకుండా పోయిందన్నారు. సొసైటీల పేరుతో బినామీ కాంట్రాక్టర్లు గోదావరి తీరంలో ఇష్టా రీతిన వ్యవహరిస్తూ, అక్రమ పద్ధతులు అనుసరిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, సొసైటీ సభ్యులను నష్టపరుస్తూ వారు మాత్రమే కోట్లు గడిస్తున్నారని తెలిపారు. వాస్తవానికి 3.5 మీటర్ల మేటలనే తీయాలి కానీ హద్దులు లేకుండా తీస్తున్నారన్నారు. వీరు తవ్వుకోవడం, అమ్ముకోవడం అనే విధ్వంసకర విధానంతో ప్రకృతి విధ్వంసానికి కారణం అవుతున్నారని ఆక్షేపించారు. ఇసుక అక్రమ తోలకాలవల్ల కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి యాసంగి పంటలకు పెనుముప్పుగా తయారైందన్నారు. మిషన్ భగీరథ లాంటి పథకాలతో త్రాగునీటి అవసరాలు తీర్చుకునేది కూడా గోదావరి జలాల తోటే అన్నారు. మన రాజ్యాంగం లోని 51 వ అధికరణ ప్రకారం నదులు, సరస్సులతోపాటు సహజ పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత యావత్ ప్రజానీకంపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ చట్టం 1996, పర్యావరణ ప్రభావ అంచనా 2006 నిబంధనల ప్రకారం పర్యావరణ అనుమతులు పొందిన నిర్దేశిత ప్రాంతాల్లోనే ఇసుక తవ్వకాలు జరపాలన్నారు. ఇది సంబంధిత అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ ఇసుక అక్రమ తవ్వకాలను నివారించాలంటే, సహజ వనరులను రక్షించుకోవాలంటే ప్రభుత్వమే ఇసుక తవ్వకాలను జరపాలన్నారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని ఇసుక మాఫియాని అరికట్టాలని, పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే కలిసి వచ్చే అన్ని పార్టీలను, ప్రజాసంఘాలను అందర్నీ కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఓటే ప్రజాస్వామ్యానికి మూలం : ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాలియా


మణుగూరు, జనవరి 24 (భారతశక్తి): ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమైన ఆయుధమని దాన్ని ఉపయోగించుకొని ప్రజా అవసరాలు కనుగుణంగా పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవచ్చని, దాని ప్రాధాన్యతను సక్రమంగా తెలుసుకొని ఉపయోగించుకుంటే భారత దేశ భవిష్యత్తును తీర్చిదిద్దవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వాలియ అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నందు పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్, సోషల్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్లో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ ఓటు ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు ఓటు ప్రాధాన్యతను తెలుసుకొని గ్రామంలోని ప్రజలతో చర్చించి ఓటు యొక్క గొప్పతనాన్ని తెలియజేయాలని ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును తమ యొక్క ముఖ్యమైన బాధ్యతగా భావించి ఉపయోగించుకొని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని కోరారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు కారం శిరీష మాట్లాడుతూ




ప్రాచీన కాలంలో రాచరిక, నిరంకుశ ప్రభుత్వాల పరిపాలన వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని వాటన్నిటిని ఎదుర్కొని ప్రజాస్వామ్యతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడంలో ఎందరో అనేక త్యాగాలు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడారన్నారు. ముఖ్యంగా యువత ఓటు ప్రాధాన్యతను తెలుసుకొని మన బాధ్యతను సక్రమంగా నిర్వహించి మంచి సమాజాన్ని నిర్మించే ప్రయత్నంలో ముందుండాలని సందర్భంగా కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు, అధ్యాపకులు కలిసి మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోషల్ సైన్స్ ఇంచార్జ్ డాక్టర్ ఎస్ రమేష్ బాబు, అధ్యాపకులు వీణ, డాక్టర్ పి భాస్కరరావు, డాక్టర్ అశోక్ శివ కుమార్, డాక్టర్ సాంబమూర్తి, నాగిరెడ్డి, బూర్గుల సతీష్, సోడే నవీన్ కుమార్, శ్రీ కళ, స్నేహ, అధ్యాపకేతర సిబ్బంది తలక్ ఆరా, నరసింహారావు, సుజాత పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపీ అర్వింద్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు

హైదరాబాద్,జనవరి 24 (భారతశక్తి): కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనపై, తన కుటుంబంపై నిరాధారమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసినందుకు సంజయ్, అర్వింద్‌లకు విడివిడిగా లీగల్ నోటీసులు జారీ చేశారు. తన రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, ప్రజల్లో తనపై ఉన్న నమ్మకాన్ని సడలించేలా వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్టు కేటీఆర్ తెలిపారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అడ్డగోలుగా మాట్లాడిన వీరు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా కేవలం దురుద్దేశం పూర్వకంగా, రాజకీయాల కోసం దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు బండి సంజయ్, అర్వింద్‌లకు కేటీఆర్ తన న్యాయవాదులతో నోటీసులు పంపించారు.



కేటీఆర్ కుటుంబం ఫోన్ ట్యాపింగ్ ద్వారా రూ.వేల కోట్లు సంపాదించిందని, సెలబ్రిటీల ఫోన్లు ట్యాప్ చేశారంటూ ఈనెల 23న నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే బండి సంజయ్‌పై సిటీ సివిల్ కోర్టులో పరువు నష్టం దావా నడుస్తున్నప్పటికీ, మళ్లీ అదే తరహాలో తప్పుడు ఆరోపణలు చేయడం దురుద్దేశపూర్వకమని మండిపడ్డారు. మరోవైపు ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పంపిన నోటీసులో ఆయన చేసిన వ్యక్తిగత దూషణలను తప్పుబట్టారు. డ్రగ్స్ సేవించడం, సరఫరా చేస్తున్నారంటూ అర్వింద్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని పేర్కొన్నారు.

# 26న పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర వేడుకలు: సికింద్రాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్, జనవరి 24 (భారత శక్తి) : గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఈనెల 26వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో ట్రాఫిక్ పోలీసులు భారీ ఆంక్షలు విధించారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరేడ్ గ్రౌండ్స్ చుట్టుపక్కల రహదారులన్నీ మూసివేయనున్నారు. ముఖ్యంగా టివోలి ఎక్స్ రోడ్స్ నుంచి ప్లాజా ఎక్స్ రోడ్స్ మధ్య రాకపోకలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

**ఈ మార్గాల్లో వెళ్లేవారు జాగ్రత్త!**

వేడుకల దృష్ట్యా సికింద్రాబాద్ పరిధిలోని ఎస్.పి. రోడ్, ఎం.జి. రోడ్, ఆర్.పి. రోడ్ మరియు ఎస్.డి. రోడ్లలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా ఉండే అవకాశం ఉంది. ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు.

**రద్దీ ఉండే ప్రధాన జంక్షన్లు:**

సంగీత్ ఎక్స్ రోడ్స్, వైఎంసీఏ (YMCA), ప్యాట్నీ, ఎస్బీఐ (SBI) ఎక్స్ రోడ్స్, ప్లాజా, సీటీవో (CTO), బ్రూక్‌బాండ్, టివోలి, స్వీకార్ ఉపకార్, తాడ్‌బండ్, రసూల్‌పురా మరియు ప్యారడైజ్ జంక్షన్ల వద్ద వాహనాల రాకపోకలకు ఆటంకం కలగవచ్చు.

**ప్రధాన మళ్లింపులు ఇలా..**

బేగంపేట వైపు నుంచి: బేగంపేట నుంచి సంగీత్ ఎక్స్ రోడ్స్ వైపు వెళ్లే వాహనాలను సీటీవో వద్ద బాలమ్రాయ్, బ్రూక్‌బాండ్, టివోలి మీదుగా వైఎంసీఏ వైపు మళ్లిస్తారు.

జేబీఎస్/కర్బానా వైపు నుంచి: ఈ మార్గంలో ప్యాట్నీ వైపు వచ్చే వాహనాలను స్వీకార్ ఉపకార్ వద్ద వైఎంసీఏ వైపు లేదా టివోలి నుంచి సీటీవో వైపు మళ్లిస్తారు.



సంగీత్ జంక్షన్ నుంచి: బేగంపేట వెళ్లాలనుకునే వారు వైఎంసీఏ వద్ద క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.

బోయిన్‌పల్లి/తాడ్‌బండ్ నుంచి: టివోలి వైపు వచ్చే వాహనాలను బ్రూక్‌బాండ్ వద్ద సీటీవో, రాణిగంజ్ మరియు ట్యాంక్‌బండ్ వైపు మళ్లిస్తారు.

ప్రయాణికులకు పోలీసుల విజ్ఞప్తి

రైలు లేదా బస్సు ప్రయాణాలు ఉన్నవారు ట్రాఫిక్ దృష్ట్యా గంట ముందుగానే ఇళ్ల నుంచి బయలుదేరాలని పోలీసులు కోరారు. వీలైనంత వరకు మెట్రో రైలు సేవలను వినియోగించుకోవడం ఉత్తమమని సూచించారు. ఎప్పటికప్పుడు తాజా సమాచారం కోసం సోషల్ మీడియా హ్యాండిల్ @MalkajgiriCop ను ఫాలో అవ్వాలని, ఏదైనా అత్యవసర సాయం కోసం ట్రాఫిక్ హెల్ప్‌లైన్ 8712662999 కు కాల్ చేయాలని కోరారు.



# వ్యసనాలకు దూరంగా.. సేవకు దగ్గరగా!



- **యువతకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి పిలుపు..**
- **ప్రభుత్వ పాఠశాలల్లో డైనింగ్ షెడ్, ఆర్వో ప్లాంట్ ప్రారంభం..**

కొత్తపేట, జనవరి 24 (భారత శక్తి): యువత చెడు వ్యసనాల వైపు మళ్లకుండా, సేవా దృక్పథాన్ని అలవర్చుకుని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కోరారు. హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌తో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. మోహన్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నిర్మించిన డైనింగ్ షెడ్‌ను, కొత్తపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను వారు ప్రారంభించి విద్యార్థులతో ముచ్చటించారు.

- **విలాసాలు వద్దు.. విలువల వైపు నడవండి..**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ.. నేటి తరం యువత డ్రగ్స్, మద్యం వంటి వినాశకర అలవాట్లకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని హితవు పలికారు. "విలాసాల కోసం సమయాన్ని వృథా చేయకుండా, పేదలకు అండగా నిలవడంలోనే నిజమైన తృప్తి ఉంటుంది. విద్య, వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో సామాన్యులకు అండగా నిలవాల్సిన బాధ్యత స్వచ్ఛంద సంస్థలపై ఉంది" అని ఆయన పేర్కొన్నారు. తాను అమెరికాలో స్థిరపడిన కాలంలోనే హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, నిజామాబాద్ జిల్లాలోని రైతులకు అండగా నిలిచిన వైనాన్ని యువతకు స్ఫూర్తిగా వివరించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఖరీదైన విలాసాలకు పోకుండా సేవా కార్యక్రమాలు చేపట్టిన వైశ్య యూత్ అసోసియేషన్ ప్రతినిధులను మధుయాష్కి గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామారావు, హెచ్‌ఎం ఆంజనేయులు, నాయకులు లింగాల కిషోర్ గౌడ్, నారపరాజు రజిని రావు, బొగ్గారపు శరత్ చంద్ర, వరుణ్, వైశ్య యూత్ అసోసియేషన్ ప్రతినిధులు సముద్రాల దేవేందర్, దైత లక్ష్మణ్, వంశీ, మేకల సత్యనారాయణ, మహేందర్ యాదవ్, షరీఫ్, జహంగీర్ బాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీ నగర్ రైతు బజార్ 'ఆదర్శం' కావాలి: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

- **భారతీనగర్‌లో రూ. 5 కోట్లతో నిర్మించిన రైతు బజార్ ప్రారంభం శేరిలింగంపల్లిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం..**




శేరిలింగంపల్లి, జనవరి 24 (భారత శక్తి): నగరంలోని ఇతర రైతు బజార్లకు భారతీ నగర్ రైతు బజార్ ఒక ఆదర్శంగా నిలవాలని హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆకాంక్షించారు. శనివారం శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని భారతీ నగర్‌లో రూ.5 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆధునిక రైతు బజార్‌ను, బాంబే కాలనీలో రూ.2.47 కోట్లతో నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం ఎంఐజి (MIG) కాలనీలో రూ.1.20 కోట్లతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు. అన్ని సదుపాయాలు ఒకే చోట ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. భారతీ నగర్ రైతు బజార్‌ను వినియోగదారులకు అన్ని విధాలుగా ప్రయోజనకరంగా ఉండేలా అత్యుత్తమ హంగులతో నిర్మించామని తెలిపారు. నాలుగు విభాగాల షెడ్లు: ఈ బజార్‌లో మొత్తం 4 కేటగిరీల షెడ్లు ఉంటాయని, ఒక్కో షెడ్‌లో 26 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. విభజన: షెడ్ 1 పండ్లు, పూల కోసం; షెడ్ 2 కూరగాయల కోసం; షెడ్ 3 చేపల విక్రయం కోసం; షెడ్ 4 మటన్, చికెన్ విక్రయాల కోసం కేటాయించినట్లు తెలిపారు. వసతులు: వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా విశాలమైన పార్కింగ్ సౌకర్యం కల్పించామన్నారు. ఒకే చోట అన్ని రకాల వస్తువులు లభించడం వల్ల అటు రైతులకు, ఇటు సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని మేయర్ పేర్కొన్నారు.

**పేదల కోసం ఫంక్షన్ హాల్**

బాంబే కాలనీలో ప్రారంభించిన మల్టీపర్పస్ హాల్ పేద, మధ్యతరగతి వర్గాల శుభకార్యాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు స్థానికులకు మెరుగైన జీవన ప్రమాణాలను అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సి. అంజిరెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, స్థానిక కార్పొరేటర్లు వి. సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ గ్రిడ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**



వైయస్సార్ కడప జిల్లా, జనవరి 24( భారత శక్తి): చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల నియోజకవర్గ గ్రామాలకు తాగునీరందించే వాటర్ గ్రిడ్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత నీటిపారుదల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్లో పులివెందుల వాటర్ గ్రిడ్ పనుల పురోగతిపై రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సంబంధిత ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల వాటర్ గ్రిడ్ పథకం ద్వారా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించి ప్రాజెక్టు పనులను కూడా దాదాపు పూర్తి చేసి నిర్వహణలోకి తీసుకురావడం జరిగిందన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను తక్షణమే పూర్తి చేసి ప్రారంభోత్సవంకు సిద్ధం చేసేలా దృష్టి సారించాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ఇంకా ఏవైనా అవసరమైన వనరులను సమకూర్చుకుని తక్షణమే పూర్తి చేయాలన్నారు. కాగా కేంద్ర జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.480 కోట్ల వ్యయంతో చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా పులివెందుల నియోజకవర్గంలో 299 గ్రామ పంచాయతీలలోని జనాభాకు మంచి నీటిని నిరంతరాయముగా నీరు అందించే ఉద్దేశ్యంతో పులివెందుల వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వచ్చే నెలలోపు అసంపూర్తి పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, ఈఈ శ్రీనివాసులు, డీఈఈలు కిరణ్ కుమార్ రెడ్డి, అంజలీ దేవి, ఎంఈఐఎల్ ప్రాజెక్టు మేనేజర్ రవికుమార్, ఆర్ అండ్ బి ఈఈ మాధవి అధికారులు, ఏఈఈలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

ఎల్బీనగర్, జనవరి 24 (భారత శక్తి): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా దిల్ సుఖ్ నగర్ లోని హైదరాబాద్ 2 డిపోలో ప్రమాద రహితంగా బస్సులు నడిపే ఉత్తమ డ్రైవర్స్ ను ఘనంగా సన్మానించారు.దిల్ సుఖ్ నగర్ హైదరాబాద్ 2 డిపోలో జరిగిన రోడ్ భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో ఆర్టీసి హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్, హైదరాబాద్ జోన్ ఈడి ఖుస్రోశ ఖాన్, హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా ఆర్ఎం శ్రీలత లు ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా 28 సంవత్సరాలు బస్సులు నడుపుతూ ఒక్కసారి కూడా యాక్సిడెంట్ కు గురి కాకుండా ప్రయాణికులను సురక్షితంగా గమ్యాలకు చేర్చుతున్న ఉత్తమ డ్రైవర్లను కుటుంబ సభ్యులతో కలిపి ఘనంగా సన్మానించారు. వారికి ప్రోత్సాహకాలు,బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ఆర్ఎం సుగుణాకర్, సరస్వతి,డిఎం సమత, మలక్ పేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, డ్రైవర్లు, ఆర్టీసీ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు/అవగాహన కార్యక్రమాలు

కడప, భారత శక్తి ప్రతినిధి, జనవరి 24: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా, డాక్టర్ సి.యామిని, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప, సెక్రటరీ కంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే చెన్నూరు మండలం బుడ్డాయపల్లి నందు "నల్సా (ఆశ అవగాహన, మద్దతు, సహాయం మరియు చర్య) ప్రామాణిక ఆపరేటింగ్ విధానం - బాల్య వివాహాలను నిర్మూలించడానికి, 2025, నల్సా పథకములు మరియు "జాతీయ యువజన దినోత్సవం" సందర్భంగా అవగాహన కార్యక్రమం". నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించడం.

మద్దతు: బాల్య వివాహాల నుండి రక్షించబడిన వారికి మానసిక, సామాజిక మద్దతు అందించడం.

సహాయం: బాధితులకు ఉచిత చట్టపరమైన సలహా, కోర్టులో ప్రాతినిధ్యం, పునరావాసం (విద్య, వృత్తి శిక్షణ) కల్పించడం.

చర్య: ఫిర్యాదులు స్వీకరించడం, చట్టపరమైన




చర్యలు తీసుకోవడం, అధికారులతో సమన్వయం చేయడం, లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కారం చూపడం.

ఆశ యొక్క యూనిట్ నిర్మాణం: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ నేతృత్వంలో ఈ యూనిట్ ఏర్పాటు చేయబడుతుంది. ఇందులో జిల్లా ప్రధాన సెషన్స్ జడ్జి, ఫ్యామిలీ కోర్టు జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సభ్యులుగా ఉంటారు.

నల్సా పాత్ర: నల్సా అనేది బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సేవలు అందించే సంస్థ. ఆశ ప్రోగ్రామ్ ద్వారా బాల్య వివాహాల నిర్మూలనలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది.

సంక్షిప్తంగా: ఆశ అనేది బాల్య వివాహాల నివారణకు నల్సా ప్రారంభించిన ఒక సమగ్ర కార్యక్రమం, ఇది చట్టపరమైన, సామాజిక, మానసిక సహాయాన్ని అందిస్తూ, బాధితులకు అండగా నిలుస్తుంది. చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగంశాలను వివరించారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పానెల్ న్యాయవాది మరియు పారా లీగల్ వాలంటరీలు ఎన్జీవోలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# నా మిత్రుడు అనునిత్యం నగరి కోసం తపించేవారు: సీఎం చంద్రబాబు

చిత్తూరు, జనవరి 24(భారత శక్తి):చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గాన్ని తన సొంత నియోజకవర్గమైన కుప్పం తరహాలో అభివృద్ధి చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. 2029 ఎన్నికల నాటికి నగరికి కృష్ణా జలాలను తీసుకొచ్చి సాగు, తాగునీటి కష్టాలు తీర్చే బాధ్యత తనదని ఆయన స్పష్టం చేశారు. స్థానిక యువత ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా పరిశ్రమలను తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. శనివారం నగరిలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ అభివృద్ధిపై కీలక హామీలు ఇచ్చారు. నగరితో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావిస్తూ, "నగరి తెలుగుదేశం పార్టీకి కంచుకోట. నా మిత్రుడు, దివంగత నేత గాలి ముద్దుకృష్ణమ నాయుడు ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం తపించేవారు. గడిచిన ఐదేళ్లలో ఇక్కడ అభివృద్ధి ఆగిపోయింది. ఇప్పుడు మళ్లీ మంచి రోజులు మొదలయ్యాయి" అని వ్యాఖ్యానించారు. పేదల అభ్యున్నతి కోసం చేపట్టిన పీ4 (పేదరికంపై గెలుపు) కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకొచ్చిన మార్గదర్శులను కూడా సీఎం సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ నాయుడు, ఎంపీ డి.ప్రసాదరావు తదితర నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వ్యర్థాల సేకరణ కోసం రూపొందించిన 'స్వచ్ఛ రథాల'ను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన మెప్మా, డ్వాక్రా మహిళల ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించి వారిని అభినందించారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ పలువురిని సన్మానించారు. "స్వచ్ఛాంధ్ర అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు, అది మనందరి జీవన విధానం కావాలి. ఏడాది క్రితం ఒక ఉద్యమంలా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ప్రతి నెలా మూడో శనివారం నేతలు, అధికారులు పాల్గొంటున్నారు. ప్రజలంతా భాగస్వాములైతేనే దీని లక్ష్యం నెరవేరుతుంది" అని పిలుపునిచ్చారు. సమైక్యాంధ్రలో సీఎంగా ఉన్నప్పుడు తాను ప్రారంభించిన జన్మభూమి, పచ్చదనంపరిశుభ్రత కార్యక్రమాలను ఆయన గుర్తుచేశారు.

## నాంపల్లి ఫర్నిచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్, జనవరి 24( భారత శక్తి):నాంపల్లిలోని ఓ ఫర్నీచర్ దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. బచ్చా క్యాజిల్ ఫర్నిచర్ దుకాణంలో మంటలు చెలరేగి నాలుగో అంతస్తు వరకు వ్యాపించాయి. ప్రమాదం మొదట గ్రౌండ్ ఫ్లోర్‌లో సంభవించి, ఆపై నాలుగు అంతస్తులకు విస్తరించింది. రోబో ఫైర్ మిషన్ ద్వారా అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఘటనా స్థలానికి భారీ క్రేన్లు చేరుకున్నాయి. భవనం లోపల ఇద్దరు చిన్నారులు, నలుగురు పెద్దలు చిక్కుకున్నట్లు సిబ్బంది గుర్తించారు. స్కైలాడర్ ద్వారా నాలుగో అంతస్తు అద్దాలను పగులగొట్టి వారిని రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. భవనం పరిసర ప్రాంతాల ప్రజలను అధికారులు ఖాళీ చేయించారు. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతుండటంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ఫర్నిచర్ దుకాణంలోని సెల్లార్‌లో ఫర్నిచర్ నిల్వ ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఎనిమిది ఫైరింజన్లతో మంటలను ఆర్పుతున్నారు. అగ్ని ప్రమాద ప్రాంతంలో పోలీసులు, హైడ్రా సిబ్బంది, విపత్తు నిర్వహణ బృందం సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలంలో అంబులెన్సులు అందుబాటులో ఉంచారు. ప్రమాద తీవ్రతను పెంచే వస్తువులను అక్కడి నుంచి తరలించారు.

## అన్నవరం ప్రసాదం కౌంటర్ లో ఎలుకలు... ఇద్దరిపై వేటు

అన్నవరం, జనవరి 24(భారత శక్తి):అన్నవరం దేవస్థానం ప్రసాదం మరోసారి వివాదాల చుట్టూ తిరుగుతోంది. ఇటీవల ప్రసాదంలో నత్త ఉందంటూ ఓ జంట చేసిన హంగామా ఇంకా చల్లారకముందే, ఇప్పుడు ప్రసాదం కౌంటర్ వద్ద ఎలుకల హల్‌చల్ కొత్త దుమారాన్ని లేపింది. ఇటీవల అన్నవరం హైవేపై ఏర్పాటు చేసిన ప్రసాదం కౌంటర్‌లో ప్రసాదం బుట్టల మధ్య ఎలుకలు పరుగులు తీస్తూ తిరుగుతున్న దృశ్యాలు కనిపించాయి. వాటిని వీడియోగా తీసిన ఓ భక్తుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో విషయం క్షణాల్లో వైరల్ అయ్యింది. ఇప్పటికే ప్రసాదం పరిశుభ్రతపై చర్చ జరుగుతున్న సమయంలో ఈ వీడియో రావడంతో భక్తుల్లో ఆందోళన మరింత పెరిగింది. ఈ ఘటనపై భక్తులు అక్కడే ఉన్న సిబ్బందిని ప్రశ్నించగా.. "కొనాలంటే కొనండి.. లేకపోతే వెళ్లిపోండి" అన్నట్టుగా నిర్లక్ష్యంగా స్పందించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం కాస్తా దేవస్థానం అధికారుల దృష్టికి వెళ్లడంతో వారు సీరియస్‌గా స్పందించారు. వెంటనే ఘటనపై అంతర్గత విచారణ చేపట్టిన అధికారులు, పర్యవేక్షణ లోపం ఉందని తేల్చారు. బాధ్యతారహితంగా వ్యవహరించారని నిర్ధారించడంతో ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ దేవస్థానం ఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు భక్తులకు హామీ ఇచ్చారు.

## కిటకిటలాడుతున్న తిరుమల.. సర్వదర్శనానికి 24 గంటలు

తిరుమల్లా, జనవరి 24( భారత శక్తి):కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి కొలువుదీరిన పుణ్యక్షేత్రం తిరుమల భక్తులతో కిటకిటలాడుతోంది. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పోటెత్తుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో తిరుమల జనసంద్రంగా మారింది. కొండపై ఉన్న అన్ని కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. మరోవైపు, స్వామి వారిని నిన్న 69,726 మంది భక్తులు దర్శించుకున్నారు. మొత్తం 27,832 మంది తలనీలాలు సమర్పించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల రూ. 4.12 కోట్ల హుండీ ఆదాయం వచ్చింది.

## షోరూమ్‌లోనే వాహన రిజిస్ట్రేషన్.. తెలంగాణలో నేటి నుంచి కొత్త విధానం అమలు

హైదరాబాద్, జనవరి 24( భారత శక్తి):తెలంగాణలో వాహన కొనుగోలుదారులకు ఆర్టీఓ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తప్పనున్నాయి. వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానం శనివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. ఇకపై వాహనం కొనుగోలు చేసిన డీలర్ పాయింట్ వద్దే శాశ్వత రిజిస్ట్రేషన్ పూర్తిచేసే సౌలభ్యం అందుబాటులోకి వచ్చింది. ఈ విధానం ద్వారా సమయం ఆదా అవడంతో పాటు వాహనదారులకు వేగంగా సేవలు అందనున్నాయి. వాహనదారులకు సౌలభ్యం కల్పించే ఉద్దేశంతో ఈ నెల 8న రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానపరమైన నిర్ణయం తీసుకుంది. దీనికి అనుగుణంగా రవాణా శాఖ అధికారులు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మాదాపూర్ శ్రీకృష్ణ ఆటోమోటివ్స్ షోరూమ్‌లో ఈ కొత్త విధానాన్ని ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో సంయుక్త రవాణా కమిషనర్ (జేటీసీ) మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ స్వయంగా వాహనదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు.

**కొత్త విధానంలో రిజిస్ట్రేషన్ ఇలా..**

నూతన విధానం ప్రకారం, వాహనం కొనుగోలు చేసిన తర్వాత డీలరే రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తారు. ఇన్వాయిస్, ఫారం21, ఫారం 22, ఇన్సూరెన్స్, అడ్రస్ ప్రూఫ్, వాహన ఫొటోలు వంటి అవసరమైన పత్రాలన్నింటినీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. రవాణా శాఖ అధికారి ఆ దరఖాస్తును ఆన్‌లైన్‌లోనే పరిశీలించి, వెంటనే రిజిస్ట్రేషన్ నంబరు కేటాయిస్తారు. ఉదయం వాహనం కొంటే సాయంత్రంలోగా, సాయంత్రం కొంటే మరుసటి రోజు ఉదయంలోగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. అనంతరం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ) నేరుగా స్పీడ్ పోస్టు ద్వారా వాహన యజమాని చిరునామాకు చేరుతుంది.

**వీటికి మాత్రమే వర్తింపు..**

అయితే, ఈ కొత్త విధానం కేవలం ప్రైవేట్ వాహనాలైన బైక్‌లు, కార్లకు మాత్రమే వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. వాణిజ్య (ట్రాన్స్‌పోర్ట్) వాహనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ యథావిధిగా ఆర్టీఓ కార్యాలయాల్లోనే కొనసాగుతుంది. ఈ విధానం అమలులో పారదర్శకత కోసం అవసరమైతే డీలర్ల షోరూమ్‌లలో తనిఖీలు నిర్వహిస్తామని రవాణా శాఖ తెలిపింది. ఈ నూతన విధానంపై రాష్ట్రంలోని 33 జిల్లాల అధికారులకు రవాణా శాఖ కమిషనర్ ఆన్‌లైన్ సమావేశం ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

## భారత్ పై తగ్గనున్న ట్రంప్ టారిఫ్ లు..!

అమెరికా, జనవరి 24: భారత్ పై అమెరికా అధ్యక్షుడు విధించిన టారిఫ్ లు తగ్గించే యోచనలో ఉన్నట్లు అగ్రరాజ్యం సంకేతాలు వెలువరించింది. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్నందుకు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై 25 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ప్రతీకార సుంకాలు 25 శాతం కలిపి మొత్తంగా మన దేశంపై 50 శాతం సుంకాలు విధించారు. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే వస్తుసేవలపై ట్రంప్ ప్రభుత్వం 50 శాతం సుంకాలు వసూలు చేస్తోంది. అయితే, ఇటీవల రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించింది. దీంతో అమెరికా సుంకాలు సగానికి తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ విషయాన్ని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.

## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది: ప్రధాని మోదీ

ఢిల్లీ, జనవరి 24(భారత శక్తి):భారతదేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మనదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని, ఇందుకోసం వివిధ దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు. తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం అనేక అవకాశాలను సృష్టిస్తోందని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్‌గార్ మేళా కార్యక్రమం ఇప్పుడు ఒక సంస్థగా రూపాంతరం చెందిందని అన్నారు. రోజ్‌గార్ వేదికగా దేశంలోని లక్షలాది మంది ఉద్యోగాలు పొందారని ఆయన వెల్లడించారు. యువతకు సరైన, సమగ్ర అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని, దీని ద్వారా దేశ, విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## 'టీ హబ్'పై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్, జనవరి 24(భారత శక్తి):టీ హబ్‌ను ఒక ప్రత్యేక స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలని, అందులోకి ప్రభుత్వ కార్యాలయాలను తరలించవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న కొన్ని ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లుగా వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఈ విషయంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. టీ హబ్‌ను స్టార్టప్‌ల కోసం ఒక ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. దాని స్వరూపాన్ని మార్చేలా ఇతర కార్యాలయాలను ఏర్పాటు చేసే ఆలోచనలుంటే వెంటనే విరమించుకోవాలని ఆదేశించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలను, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు. ఏ పరిస్థితుల్లోనూ టీ హబ్ ప్రాధాన్యతను తగ్గించవద్దని ఆయన స్పష్టం చేశారు.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ... ఇద్దరు మావోలు అరెస్ట్



హైదరాబాద్, జనవరి 24(భారత శక్తి):ఇప్పటికే వరుస ఎన్ కౌంటర్లు, లొంగుబాట్లతో భారీగా దెబ్బతిన్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్, మిలిటరీ ఇన్‌స్ట్రక్టర్ మీసాల సాల్మన్ అలియాస్ సంతోశ్ నాగరాజు, డీవీసీఎం అయిన ఆయన భార్యను నాగర్ కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. అచ్చంపేటకు వచ్చిన వీరు... మావోయిస్టు ఫ్రంట్ సంస్థల నేతల సాయంతో మావోయిస్టు కార్యకలాపాలను తిరిగి పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. వీరితో పాటు మహబూబ్ నగర్, నల్లమల ప్రాంతాల్లో మావోయిస్టులకు సహకరిస్తూ, వారికి ఆశ్రయం కల్పిస్తున్న మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో సివిల్ లిబర్టీస్ కమిటీ జాయింట్ సెక్రటరీ జక్క బాలయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ కోకన్వీనర్ ఎడ్ల అంబయ్య, మంశెట్టి యాదయ్య ఉన్నారు. ఎర్టిగా కారులో మన్ననూరు నుంచి అచ్చంపేటకు వెళుతున్న సమయంలో వీరిని అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు.



బీజేపీ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్,చంపాపేట్ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి (55) అనారోగ్య కారణంతో శుక్రవారం రాత్రి 8 గంటలకు చనిపోయారు.డివిజన్ ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్నేహితుల కొరకై రేపు ఉదయం ఆయన పార్థివ శరీరం కర్మాన్ ఘాట్ లోని ఆయన నివాసానికి తీసుకురానున్నారు.

ఎల్బీనగర్, జనవరి 24 (భారత శక్తి ):

## ఈసారి రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయెన్

ఢిల్లీ, జనవరి 24 (భారత శక్తి):భారత్, యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యేందుకు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. ఆమెతో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో లూయిస్ శాంటోస్ డా కోస్టా కూడా ఈ వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన ఇరుపక్షాల సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది. ఢిల్లీ విమానాశ్రయంలో ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌కు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద స్వాగతం పలికారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్యాలైన భారత్, ఈయూల మధ్య పరస్పర విశ్వాసం, భాగస్వామ్య విలువలతో బంధం బలపడుతోందని భారత విదేశాంగ శాఖ ఈ సందర్భంగా ఎక్స్‌లో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా ఈయూ విదేశాంగ విధాన చీఫ్ కజా కల్లాస్ కూడా ఢిల్లీకి వచ్చారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ, ఆర్థిక అనిశ్చితి నెలకొన్న తరుణంలో ఈయూ నేతల పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. కొద్ది రోజుల క్రితం విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈయూ దేశాల రాయబారులతో సమావేశమయ్యారు. బలమైన భారత్‌ఈయూ భాగస్వామ్యం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించగలదని, సరఫరా గొలుసులను పటిష్టం చేయగలదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు వస్తున్న ఈయూ నేతలు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అవుతారు. జనవరి 27న జరగనున్న 16వ భారత్‌ఈయూ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీతో కలిసి పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య వాణిజ్యం, భద్రత, సాంకేతికత వంటి అంశాలపై కీలక చర్చలు జరగనున్నాయి.

# ఎల్బినగర్‌లో ‘గులాబీ’కి షాక్: హస్తం గూటికి ముద్దగౌని సుమన్‌గౌడ్!

* **మధుయాష్కీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక ,సొంత గూటికి చేరిన మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు..**

ఎల్బినగర్, జనవరి 25 (భారత శక్తి): ఎల్బినగర్ నియోజకవర్గ రాజకీయాల్లో కీలక మార్పు చోటుచేసుకుంది. బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నేత, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అభ్యర్థి ముద్దగౌని సుమన్‌గౌడ్ ఆదివారం తిరిగి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మధుయాష్కీ గౌడ్ నివాసంలో ఆయన సమక్షంలో సుమన్‌గౌడ్ అధికారికంగా పార్టీలో చేరారు.

**తిరిగి గూటికి చేరిన ‘యూత్’ నేత:**

గతంలో ఎల్బినగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సుమన్‌గౌడ్ క్రియాశీలక పాత్ర పోషించారు. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో బి.ఆర్.ఎస్ తీర్థం పుచ్చుకున్న ఆయన, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ నుండి కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేశారు. నియోజకవర్గంలో యువతపై మంచి పట్టున్న నాయకుడిగా పేరున్న సుమన్‌గౌడ్, మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో మళ్లీ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు.



* **ఎల్బీనగర్లో బలపడుతున్న కాంగ్రెస్ శ్రేణులు:**

ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ, పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసే నాయకులకు కాంగ్రెస్‌లో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నారు. సుమన్‌గౌడ్ చేరికతో ఎల్బినగర్ అసెంబ్లీ పరిధిలో, ముఖ్యంగా బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్‌లో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## ధర్మ రక్షణకు హిందువులంతా ఏకం కావాలి

* **బాలాపూర్ సభకు భారీగా తరలిన భక్తులు**
* **చొరబాటుదారులను ఏరిపారేయాలి: కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..**

వనస్థలిపురం, జనవరి 24 (భారత శక్తి) : దేశ భవిష్యత్తు కోసం, రేపటి తరాల భద్రత కోసం హిందూ సమాజం మేల్కొనాల్సిన సమయం ఆసన్నమైందని బి.ఎన్. రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పిలుపునిచ్చారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో, గణేష్ సేన సహకారంతో నిర్వహిస్తున్న *“జాగో భాగ్యనగర్ - ఛలో బాలాపూర్ ధర్మ రక్షణ సభ”*కు సంఘీభావంగా ఆయన ఆధ్వర్యంలో భారీ కాన్వాయ్ బయలుదేరి వెళ్ళింది.

* **ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు:**

కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం ఎన్జీఓస్ కాలనీలోని గణేష్ దేవాలయంలో కార్పొరేటర్ లచ్చి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభ విజయవంతం కావాలని, ధర్మ పరిరక్షణ ధ్యేయం నెరవేరాలని ప్రార్థించారు. అనంతరం అక్కడి నుంచి కార్యకర్తలు, భక్తులతో కలిసి భారీ ర్యాలీగా బాలాపూర్ సభకు బయలుదేరారు.



* **చొరబాటుదారులతో ముప్పు:**

ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ.. నగరంలోకి అక్రమంగా ప్రవేశిస్తున్న బంగ్లాదేశీయులు, రోహింగ్యా ముస్లింల వల్ల స్థానికులకు ముప్పు పొంచి ఉందన్నారు. అక్రమ చొరబాటుదారులను తక్షణమే గుర్తించి, అరెస్టు చేసి వారి దేశాలకు తిప్పి పంపాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఐక్యత, శాంతిని కాపాడుకుంటూనే, ధర్మాన్ని రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ కదిలిరావాలని కోరారు.

* **తరలివచ్చిన నేతలు, భక్తులు**

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జై శ్రీరామ్, ధర్మ రక్షణే మన లక్ష్యం అంటూ సాగిన నినాదాలతో ఎన్జీఓస్ కాలనీ పరిసరాలు మార్మోగాయి.

## కర్తవ్య నిర్వహణలో మేటి.. లింగయ్య గౌడ్ కు ఘన సత్కారం

* **ఉప్పల్ డిపోలో ఘనంగా ‘డ్రైవర్ల దినోత్సవం’**

ఉప్పల్, జనవరి 24 (భారత శక్తి): నిరంతరం ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతూ, క్రమశిక్షణతో కూడిన సేవలు అందిస్తున్న డ్రైవర్ల సేవలు వెలకట్టలేనివని ఉప్పల్ ఆర్టీసీ డిపో సిబ్బంది కొనియాడారు. జనవరి 25న నిర్వహించే ‘డ్రైవర్స్ దినోత్సవం’ పురస్కరించుకుని శనివారం ఉప్పల్ డిపోలో ముందస్తు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపోకు చెందిన సీనియర్ డ్రైవర్ సుంకరి లింగయ్య



గౌడ్ను తోటి ఉద్యోగులు ఘనంగా సత్కరించారు.

* **ఆదర్శంగా సీనియర్ డ్రైవర్ సేవలు:**

సుదీర్ఘ కాలంగా ఆర్టీసీలో ఎటువంటి ప్రమాదాలకు తావులేకుండా, అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న లింగయ్య గౌడ్ సేవలను ఈ సందర్భంగా సహచరులు గుర్తుచేసుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వృత్తి పట్ల ఆయన చూపే నిబద్ధత యువ డ్రైవర్లకు ఆదర్శమని పేర్కొన్నారు.

* **ఉత్సాహంగా పాల్గొన్న సిబ్బంది**

ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిపోకు చెందిన డ్రైవర్లు, కండక్టర్లు మరియు కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమిస్తూ, సంస్థ పురోభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. తోటి ఉద్యోగుల ఆత్మీయతకు లింగయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అక్రమ వలసదారులపై ‘ధర్మ’ పోరాటం!

* **బాలాపూర్ గడ్డపై ‘జాగో భాగ్యనగర్’ గర్జన,**
* **పార్టీలకు అతీతంగా ఐక్యంగా పోరాడదాం: మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పిలుపు..**



బాలాపూర్, జనవరి 24 (భారత శక్తి) : బాలాపూర్ గడ్డ మరో ఉద్యమానికి వేదికైంది. అక్రమ వలసదారుల ఆగడాలకు వ్యతిరేకంగా, స్థానికుల హక్కుల రక్షణ కోసం ‘గణేష్ సేన’ ఆధ్వర్యంలో నిర్వహించిన “జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్” ధర్మ రక్షణ సభ ఉవ్వెత్తున ఎగిసింది. ఈ సభకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తన నివాసం నుండి భారీ ర్యాలీగా తరలివచ్చి మద్దతు ప్రకటించారు.

* **ఇది పార్టీల పోరాటం కాదు.. ఆత్మగౌరవ సభ:**

సభలో పారిజాత నర్సింహారెడ్డి గారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ఏ ఒక్క రాజకీయ పార్టీకో పరిమితమైంది కాదని, ఇది బాలాపూర్ గ్రామస్తుల ఆత్మాభిమానానికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. శరణార్థులుగా వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు, స్థానికులను భయభ్రాంతులకు గురిచేయడం వల్లే గ్రామస్తులందరూ అఖిలపక్షంగా ఏర్పడి ఈ గళం విప్పాల్సి వచ్చిందని పేర్కొన్నారు.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక:**

అక్రమ వలసదారుల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని ఆమె డిమాండ్ చేశారు.

**చట్టం తీసుకురావాలి:**

అక్రమంగా నివసిస్తున్న వారిని గుర్తించి, అరెస్ట్ చేసి, వారి మాతృదేశాలకు పంపేలా కఠినమైన చట్టాలు రూపొందించాలి.

**ఐక్యమత్యమే బలం:**

హిందూ బంధువులందరూ పార్టీలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి అక్రమ వలసదారుల అరాచకాలపై పోరాడాలి.

*”ఒకప్పుడు స్వరాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమం ఏ విధంగానైతే ఉవ్వెత్తున ఎగిసిందో, ఇప్పుడు అక్రమ వలసదారుల నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి మరో ఉద్యమం రావాల్సిన అవసరం ఉంది.”

—— పారిజాత నర్సింహారెడ్డి*



**ముస్లిం సోదరులకూ ఇబ్బందే:**

కేవలం హిందువులే కాకుండా, స్థానిక ముస్లింలు కూడా ఈ అక్రమ వలసదారుల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె గుర్తుచేశారు. ఈ సమస్యను సామాజిక కోణంలో చూడాలని, అక్రమ చొరబాటుదారులు మన సంస్కృతికి, భద్రతకు ముప్పుగా మారకముందే మేల్కోవాలని హెచ్చరించారు.

హైదరాబాద్ నలుమూలల నుండి తరలివచ్చి ఈ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు, గణేష్ సేన ప్రతినిధులు, భారీ సంఖ్యలో గ్రామస్థులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.




## బడంగ్‌పేటలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్

బడంగ్‌పేట, జనవరి 24 (భారత శక్తి) : స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ సర్కిల్‌లో శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం (స్పెషల్ శానిటేషన్ డ్రైవ్) నిర్వహించారు. సర్కిల్ ఉప కమిషనర్ (డిప్యూటీ కమిషనర్) పి. వెంకన్నా అన్ని డివిజన్లలో పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**అవగాహన కల్పన:**

రోడ్ల పక్కన చెత్త వేయకూడదని, ఇళ్ల వద్దే తడిపొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయరాదని సూచించారు. అనంతరం 60వ డివిజన్‌లోని చందన చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన వృధా వస్తువులను సిబ్బందితో కలిసి తొలగింపజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఘన వ్యర్థాల నిర్వహణ విభాగం ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం. అభినయ్ కుమార్, సహాయ ఇంజనీర్ (AE) గంగా ప్రసాద్, సీనియర్ సహాయకులు వి. యాదగిరి, జూనియర్ సహాయకులు ఎం. నర్సింహా, పర్యావరణ ఇంజనీర్ రాము, వార్డు అధికారులు, జవాన్లు మరియు ఇతర పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



జాగో భాగ్యనగర్, చలో బాలాపూర్ అక్రమ చొరబాటుదారులను తరిమికొట్టాలని గణేష్ సేన, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన కార్యక్రమానికి గడ్డిన్నారం డివిజన్లో నుండీ వందలాది హిందూ యువకులతో బాలాపూర్ తరలివెల్లిన కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి.

**ఎల్బీనగర్, జనవరి 24 (భారత శక్తి):**

## హరిహరపురంలో పార్కు ప్రారంభం

: **బి.ఎన్. రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి.**

వనస్థలిపురం, జనవరి 24 (భారత శక్తి) : కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. శనివారం హరిహరపురం కాలనీలో రూ. 18.37 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి చేసిన నూతన పార్కును కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. దశలవారీగా డివిజన్‌లోని అన్ని కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు కూడా కాలనీ పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాలనీ



అధ్యక్షులు శంకరయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు కేవీయన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సందీప్ రెడ్డి, ట్రెజరర్ సురేష్ కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు కాలనీ కార్యవర్గ సభ్యులు జ్యోతి కుమారి, ధర్మరాజు, రాములు, ప్రభావతి, దేవేందర్, అలాగే పార్టీ నాయకులు బొమ్మ రఘురాం నేత, ప్రభాకర్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.